


తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం \ ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 02 మార్చి 2025 | పేజీలు-18

# నేడు వనపర్తికి సీఎం రాక

- నలభై ఏళ్లకు సీఎం హోదాలో వనపర్తికి రానున్న రేవంత్ రెడ్డి
- ఒకప్పుడు వనపర్తిలోనే ఉన్నత విద్యాభ్యాసం పూర్తి
- నలభై ఏళ్ల కిందట చదువుకున్న మిత్రులు, గురువులను మరవని వ్యక్తిగా గుర్తింపు
- నేడు రూ. 721కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న సీఎం.రేవంత్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మార్చి 01(ప్రజా జ్యోతి ):**

నలభై ఏళ్ల కిందట చదువుకున్న వనపర్తిని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం. రేవంత్ ప్రత్యేక దృష్టి సారించారు. 14నెలల్లోనే రూ. 1000 కోట్ల దాక నిధులు మంజూరు చేసి వనపర్తిపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. వనపర్తి మున్సిపాలిటీ పుర వీధుల్లో విద్యనభ్యసించిన రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా నేడు వనపర్తికి రానున్నారు. వనపర్తిలో చదువుకున్న విద్యార్థిగా ఈ ప్రాంతంపై ఎనలేని ఆప్యాయత, అభిమానం ఉన్న ఆయన వనపర్తికి సీఎం హోదాలో వస్తుండడంతో వనపర్తి జిల్లాలో - మిగతా2లో

# పెండింగ్ జీతాలు ఇవ్వాలి

- జీతాలు రాక ఇబ్బందులకు గురవుతున్న టీచర్స్, హెల్పర్స్
- గ్యాస్, కూరగాయలు బిల్లులు కూడా ఇవ్వాలి, యాప్స్, ఫోన్స్ సమస్య పరిష్కరించాలి
- అంగన్వాడి యూనియన్(సీఐటీయూ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి



# నీటిని రైతులకు అందేలా చూడాలి

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు(సుల్తానాబాద్) ప్రాజెక్టులో నీటి లభ్యత ఉన్నప్పటికీ, రైతులు నీటి కొరతతో తమ పంటలను ఎండబెట్టాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకుల నిర్లక్ష్యాన్ని తప్పుబడుతూ... జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ ఆధ్వర్యంలో నల్లవాగు ప్రాజెక్టు ఆనకట్టపై...



# నేడు వనపర్తికి సీఎం రాక ..

-మొదటిపేజీ తరువాయి

ఆశలు భారీగా చిగురిస్తున్నాయి.1980 నుంచి 85 వరకు ఉన్నత విద్యను వనపర్తి ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదువుకునేందుకు బోయ మశన్న నివాసంలో తన సోదరులతో కలిసి చదువుకునేవాడు. ఉన్నత విద్య అనంతరం ఇంటర్మీడియట్ విద్యను కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతూ విద్యార్థి నాయకుడిగా పని చేశారు.ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వనపర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.అనంతరం వనపర్తి పాలిటెక్నిక్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. వనపర్తి జిల్లాకు తొలిసారిగా ముఖ్యమంత్రి హోదాలో రానున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది.

వనపర్తిలో రేవంత్ రెడ్డికి ఉన్న అనుబంధం

వనపర్తిలో కొన్నాళ్లపాటే చదువుకున్నా ఇక్కడి అనుబంధాన్ని పిసిసి అధ్యక్షుడి హోదాలో ఎన్నికల సమయంలో వనపర్తికి వచ్చిన ప్రతిసారి సీఎం రేవంత్ రెడ్డి నెమరు వేసుకునే క్రమంలోనే ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. అలాంటిది ముఖ్యమంత్రి హోదాలో తన మిత్రులతో కలిసి సంభాషించేందుకు అలనాటి మధుర స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకునేందుకు సీఎం హోదాలో స్నేహభావం విలువను చాటి చెప్పేందుకు తన మిత్రులతో రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుమారు గంట నుంచి రెండు గంటల పాటు సమావేశం కానుండడం అధికారిక షెడ్యూల్ లో వెల్లడి కావడంతో రేవంత్ రెడ్డి చిన్ననాటి మిత్రులు తబ్బిబ్బి పోతున్నారు. అప్పట్లో చదువు చెప్పిన ఉపాధ్యాయుడు అయ్యలూరి రఘునాథ శర్మ ప్రస్తుతం పదవి విరమణ పొంది వనపర్తి వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు. ఆయన బోధనాస్ఫూర్తిని నెమరు వేసుకుంటూ ఆలయ నిర్వహణకు, అభివృద్ధికి చదువు చెప్పిన ఉపాధ్యాయుడిని మెప్పించేందుకు రూ. 1కోటి రూపాయలు ప్రభుత్వ నిధుల నుంచి ఇవ్వనున్నారు.తాను చదువుకున్న వనపర్తి బాలుర స్కూల్, కళాశాల అభ్యున్నతికి రూ. 60కోట్లు, రూ.257 కోట్లతో 500 పడకల ఆసుపత్రి, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, రూ. 22కోట్లతో ఐటి టవర్, రూ.81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్, రూ.40 కోట్లతో వనపర్తి -పెద్దమందడి రహదారి,మరో రూ.40 కోట్లతో గ్రామీణ రోడ్ల అభివృద్ధి వారి కోట్లతో ఎస్టి ఆవాస ప్రాంతాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు 10329 మందికి రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లను ఉచితంగా ఇచ్చేందుకు ఇక్కడే ప్రారంభించనున్నారు..మొత్తం రూ.721కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు సీఎం.రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అధ్యక్షతన రుణమేళ, జాబ్ మేళా కింద 37 కంపెనీలతో వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నేడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించి.. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించే భారీ బహిరంగ సభకు 50 నుంచి 60 వేల మందిని తరలించేందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**భారీగా వెలసిన ఫ్లెక్సీలు, కటౌట్లు**

వనపర్తిలో చదువుకున్న విద్యార్థిగా సీఎం రేవంత్ రెడ్డి వనపర్తికి వస్తుండడంతో సీఎం ముఖచిత్రాల ఫ్లెక్సీలతో వనపర్తి నిండిపోయింది. ఏ ప్రాంతం చూసిన రేవంత్ రెడ్డి ముఖచిత్రాలతో సీఎం ఫోటోలతో నిండిపోవడంతో నేడు (ఆదివారం)2న జరగనున్న సీఎం సభ పై భారీగా అంచనాలు పెరిగాయి. ఇప్పటివరకు వెల్లడించిన అభివృద్ధి కార్యక్రమాలే కాకుండా మరికొన్నిటిని సీఎం రేవంత్ రెడ్డి స్వతహాగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని ఆయన చిన్ననాటి స్నేహితులు సైతం పలు అభివృద్ధి పనులపై ప్రతిపాదనలకు ఆమోదం కోరే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. దీనికి తోడు ప్రస్తుతం కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, కమ్యూనిస్ట్ పార్టీలలో ఉన్న చాలా మంది ద్వితీయ శ్రేణి నాయకులు సైతం రేవంత్ రెడ్డికి నేరుగా పేరుతో పిలిచి మాట్లాడే సాన్నిహిత్యం ఉండే మిత్రులు నేటికీ ఉన్నారు. రాజకీయంగా సిద్ధాంతాలు విభిన్నంగా ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి రాకపై రాజకీయ వర్గాల మిత్రులలోనూ ఆసక్తి, ఉత్కంఠ, ఆశలు రేపుతున్నాయి.

**సీఎం రాక సందర్భంగా భారీ బందోబస్తు**

ముఖ్యమంత్రి వనపర్తి పర్యటన సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. 830 మంది పోలీసులు పటిష్ట బందోబస్తులో పాల్గొననున్నారు. బందోబస్తుకు సంబంధించి 3ఎస్పీలు, 3అడిషనల్ ఎస్పీలు,12మంది డీఎస్పీలు,25మంది సిఐలు, 68మంది ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులను బాధ్యులుగా నియమించారు.బందోబస్తులో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్ కోసం పాల కేంద్ర%శీ%, భగీరథ చౌరస్తా, పానగల్ రోడ్డు, డిపో రోడ్డు వద్ద ఖాళీ స్థలం వద్దు ఏర్పాట్లు చేశారు.ఎంపీ. మల్లు రవి,ఎమ్మెల్యేమేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , ఎస్పీ. గిరిధర్ రావుతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి ఉదయం హెలికాప్టర్‌లో వనపర్తికి చేరుకొని ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.అనంతరం మంజూరైన రూ. 721కోట్లకు సంబంధించిన పనులకు శంకుస్థాపనలు చేస్తారు.

**ముఖ్యమంత్రి పర్యటన ఇలా...**

ఉదయం: గం? 11:30 ని?లకు వనపర్తికి సీఎం రాక

ఉదయం: గం? 11:40 ని?లకు

శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం సందర్శన మరియు

దేవాలయ అభివృద్ధి పనులకు శిలాఫలకము ఆవిష్కరణ

మధ్యాహ్నం: గం? 12:00 ని?లకు ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) మైదానం

నందు-వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మధ్యాహ్నం: గం॥ 02:35 ని?లకు కె.డి.ఆర్. పాలిటెక్నిక్ కళాశాల మైదానము

నందు లబ్దిదారులకు వివిధ పథకముల పంపిణీ

– " ఇందిరమ్మ మహిళా శక్తి – రేవంతన్న కా భరోసా" పథకము ప్రారంభోత్సవము-రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీ మహిళా లబ్దిదారులకు కుట్టుమిషన్ల పంపిణీ

– లోన్ మేళా ద్వారా లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

– జాబ్ మేళా ద్వారా నియామక పత్రముల అందజేత

– స్టాల్స్ సందర్శన

మధ్యాహ్నం: గం॥ 03:00 ని?లకు ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభ

సాయంత్రం: గం॥ 04:35 నిలకు కార్యక్రమ ముగింపు

## కాళేశ్వరంలో 200 కి.మి. సొరంగం తవిన వారు..

నాగర్‌కర్నూల్

ఎస్ఎల్‌బిసి ప్రమాదంలో చిక్కుకుపోయిన వారిని వెలికి తీసేందుకు టన్నెల్ బోరింగ్ మిషన్‌ను కట్టింగ్ చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మనుషులు ఆనవాళ్లు ఉన్నచోట తవ్వకాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. 5-8 మీటర్ల మట్టి దిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు స్కానింగ్‌లో కనిపించాయని.. మరో నలుగురు టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లు తెలుస్తోందని స్పష్టం చేశారు. సహాయక చర్యల్లో మొత్తం 11 విభాగాల వాళ్లు పని చేస్తున్నారని పేర్కొన్నారు.పనులు వేగంగా జరగటం లేదని విమర్శిస్తున్నకొందరికి లోపల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలియదని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరంలో 200 కి.మి. సొరంగం తవ్వామని అంటున్న హరీశ్ రావు.. పదేళ్లలో ఎస్ఎస్‌బిసిలో 20 కి.మి.లు టన్నెల్ ఎందుకు తవ్వలేదు అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎస్ఎల్‌బిసి పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఈ ఘటన జరిగేది కాదేమో అని ఆయన అన్నారు. గల్లంతైన వారి ఆచూకీ మరికొద్ది గంటల్లోనే లభించే అవకాశం ఉందని తెలిపారు.

## కమిషనర్ సీరియస్ వార్నింగ్

హైదరాబాద్

సివిల్ తగాదాలు సెటిల్ మెంట్లకు పాల్పడితే ఉపేక్షించం.కానిస్టేబుల్ నుంచి ఏసీపీ వరకు అందరిపై నిఘా,నెలలో ఏసీపీ ఐదుగురు ఇన్‌స్పెక్టర్లపై క్రమశిక్షణ చర్యలు. హైదరాబాద్ సిటీ పోలీస్ స్టేషన్‌లలో సివిల్ పంచాయతీలు చేసినా కాసుల కోసం కేసులను పక్కదారిపట్టించి సెటిల్‌మెంట్లకు పాల్పడినా సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ హెచ్చరించినట్లు తెలిసింది. కమిషనరేట్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ స్థాయి నుంచి ఏసీపీల వరకు ప్రతి అధికారి పై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఇటీవల విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నమే కాకుండా మహిళా పోలీసులపట్ల అసభ్యంగా మాట్లాడిన బోరబండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌హెచ్‌వో డీఐ,లపై బదిలీ వేటు వేశారు. ఒకరిని ట్రాఫిక్ విభాగానికి మరొకరిని మరో పోలీస్ స్టేషన్ డీఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించాలి

హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద, మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్పర్సన్ వెన్నెల, తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ అలేఖ్య పుంజాల తదితరులు హాజరయ్యారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన, స్పెషల్ కమిషనర్ బీ షఫీ ఉల్లా, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ పాల్గొన్నారు. మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణ, మహిళా సాధికారత కోసం కొత్తగా తీసుకోబోయే కార్యక్రమాలపై చర్చ జరిగింది. పలు రాష్ట్రాల్లో మహిళా సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దేశంలోనే అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు.

## త్వరలో పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తొగుట

మండలంలోని సొసైటీ కార్యాలయంలో చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా సొసైటీ ముందుకు సాగుతుందని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల కేంద్రంలో పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గత ఏడాది ప్రారంభించి ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు. అలాగే ఈ ఏడాది కూడా పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగానే అధికారులు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని

# కేతకిలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహొత్సవం

- భారీగా తరలి వచ్చిన భక్తులు ప్రశాంతంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

జహీరాబాద్, మార్చ్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )

మహాశివరాత్రి సందర్భంగా ఝరాసంగం మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. శుక్రవారం ఉదయం అగ్ని గుండం ప్రవేశం, స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన, రుద్ర స్వాహకార హెరీమము, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శివపార్వతు లకు కళ్యాణ మహొత్సవం ఘనంగా నిర్వహిం చారు. సాయంత్రం భక్తజనుల మధ్య స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కనీసం స్వామివారి కళ్యాణానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించలేదు. ఇవన్నీ ఆలయం తరపున సమ కూర్చు కున్నారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ప్రత్యేకంగా మహిళలకు వాయినాలు అందజేశారు.రాత్రికి



స్వామి అమ్మవారల ఉత్సవ మూర్తులను విమానరథంలో బసవేశ్వర మందిరం వరకు ఊరేగించారు. కళ్యాణోత్సవంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సులోచన, ఆలయ ఈ ఓ శివరుద్రప్పస్వామి, ఆలయ అర్చకులు, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ జనవరి నెల పెండింగ్ జీతాలు ఇవ్వాలి

- జీతాలు రాక ఇబ్బందులకు గురవుతున్న టీచర్స్, హెల్పర్స్
- గ్యాస్, కూరగాయలు బిల్లులు కూడా ఇవ్వాలి, యాప్స్, ఫోన్స్ సమస్య పరిష్కరించాలి
- అంగన్వాడి యూనియన్(సీఐటీయూ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి
- సీఐటీయూ ఆధ్వర్యంలో జాయింట్ డైరెక్టర్ కి వినతి
- టెక్నికల్ సమస్యతో రాలేవు, వెంటనే వస్తాయన్న జాయింట్ డైరెక్టర్

జహీరాబాద్, మార్చ్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )

ఐసిడిఎస్ ప్రాజెక్టులోని టీచర్లు హెల్పర్లకు జనవరి నెల వేతనం ఇప్పటి వరకు రాకపోవడంతో టీచర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవు తున్నారనీ, కేవలం అంగన్వాడి సెంటర్లపై ఆధారపడి పని చేసే అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు వేతనం రాకపోవడంతో ఇబ్బందికరంగా మారిందనీ, కావున తక్షణమే వేతనాలు ఇప్పించాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ - హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోనీ ఐసీడి ఎస్ డైరెక్టర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భగా జయలక్ష్మి మాట్లాడుతూ పోరాడితేనే డిసెంబర్ నెల వేతనాలు వచ్చాయి. జనవరి నెల వేతనం ఇంకా రాకపోవడం ఏంటని, టెక్నికల్ సమస్య ఉంటే డిసెంబర్ నెల ఎలా వచ్చాయని, జనవరి కూడా రావాలి కదా అని అన్నారు. ఇప్పటి వరకు వేతనము ఎందుకు రాలేదని అధికారులను అడిగితే ఏపీజీవీబీ నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారినందున ఐఎఫ్ ఎస్సి కోడ్ వల్ల ఆలస్యం అవుతున్నాయని సమాధానం చెబుతున్నారే తప్ప ఇప్పటి వరకు వేతనాలు రావటం లేదు. ఇదే రకంగా





ప్రతి సంవత్సరం కూడా జహీరాబాద్ ప్రాజెక్టు టీచర్లకు, హెల్పర్లకు మార్చి లేదా ఏదో ఒక వేతనాలు నెల ఆలస్యంగానే రావడం జరుగుతుంది. కావున వెంటనే పై అధికారులు చొరవ తీసుకొని తక్షణమే వేతనాలు వచ్చే రకంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే రకంగా కూరగాయలు, గ్యాస్ బిల్లులు, మినీ సెంటర్ వాళ్లకు పెరిగిన వేతనాలు ఇవ్వాలనీ, ఫోన్స్, యాప్స్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, యూనియన్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి నాగరాణి, నాయకులు జగదాంబ, సబితా, అంజమ్మ, నాగమణి, బుజ్జమ్మ శోభ, బుజ్జమ్మ తదితరులున్నారు.

# నల్లవాగు ప్రాజెక్టులోని నీటిని రైతులకు అందేలా చూడాలి: గుర్రపు మచ్చేందర్

సిర్గాపూర్ మార్చి 01(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు(సుల్తానాబాద్) ప్రాజెక్టులో నీటి లభ్యత ఉన్నప్పటికీ, రైతులు నీటి కొరతతో తమ పంటలను ఎండబెట్టాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకుల నిర్లక్ష్యాన్ని తప్పుబడుతూ...జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ ఆధ్వర్యంలో నల్లవాగు ప్రాజెక్టు ఆనకట్టపై ప్రత్యేకంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుర్రపు మచ్చేందర్ మాట్లాడుతూ...నాలుగు గ్రాములకు నీరు అందేలా చూడాలన్నారు. నల్లవాగు కాలువ నుండి నాలుగు గ్రామల పంటకు నీటి కొరత ఉందని కృష్ణాపూర్, మార్డి, ఇంద్రనాగర్, కల్హేర్ జొన్న పంట కొరకు నీటిని విడుదల చెయ్యాలన్నారు. నీటి విడుదల కొరకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి, ఎంపీ సురేష కుమార్ షట్కర్ ని రైతులకు ఆదుకోవాలన్నారు. రైతే దేశానికి వెన్ను మొక్క లాంటి వారన్నారు. నల్లనాగు ప్రాజెక్టుకి 4000 ఎకరాల పంట ఉండగా దానికి 2500 ఎకరాలు జొన్న పంట ఉందన్నారు. ఒకొక్క రైతు ఒక ఎకరానికి సుమారు 20-25 క్వింటల్ పంటను పండిస్తారన్నారు.రైతులకు తక్షణ సాయం అందించాలని, ప్రాజెక్టు నీటిని సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని, రైతులకు తక్షణ సహాయం అందించాలని అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నీరు అందక రైతుల పంట నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. రైతుల పంటకు నీరు అందేలా అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే సహకరించాలని కోరారు. ఈ ప్రెస్ మీట్ ఎలాంటి రాజకీయం కాదని రైతుల కొరకు మాత్రమేనని గుర్రపు మచ్చేందర్ అన్నారు. మాజీ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అమ్రేనాయక్, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, నాగిరెడ్డి, అనుమల తుకారాం, గుఱ్ఱపు నర్సింలు, పరశురాం రెడ్డి, అశోక్, నగేష్, సురేష్, విజయ్ రాజు, కిషన్ సింగ్, శ్రీనివాస్, అభి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



# అభినందనీయుడు సిద్దేశ్వర స్వామి దత్తగిరి ట్రస్ట్ చైర్మన్ అల్లాడి



జహీరాబాద్, మార్చ్ 01 ( ప్రజా జ్యోతి న్యూస్ )

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మహా కుంభమేళా ఉత్సవాలలో దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ చేసిన సేవలను గుర్తించి అఖిలభారత జూన అఖడ గుర్తించడం అభినందనీయమని బర్దిపూర్ దత్త గిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం గుప్త పేర్కొన్నారు. ఆయన ఆస్ట్రేలియా పర్యటనను ముగించు కొని శనివారం దత్తగిరి ఆశ్రమలు పూజలు నిర్వ హించారు. అనంతరం ఆశ్రమ పీఠాధి పతులు శ్రీశ్రీశ్రీ 1008 అవధూత గిరి, డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ను ఘనంగా సన్మానించారు. 41 రోజుల పాటు ఆశ్రమం తరపున కుంభమేళకు వచ్చిన తెలుగు రాష్ట్రాల భక్తులకు పలు సేవలు నిర్వహించామన్నారు. సేవలను గుర్తించిన జూన అఖడ 1008 బిరుదుతో పాటు ఆశ్రమానికి మహా మండలేశ్వర పీఠాధిపతిగా నియమించడం హర్షించ దగ్గ విషయమన్నారు. భారతదేశ వ్యాప్తంగా కుంభమేళలు ఎక్కడ జరిగిన దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగు తాయన్నారు.

# ఎఫ్ బి ఫాబ్రికేషన్ పరిశ్రమను ప్రారంభించిన ఎస్సై సుభాష్ గౌడ్...

- ఎఫ్బి ఫ్యాబ్రికేషన్ యజమాని మురారి



మనోహరాబాద్, మార్చ్ 01 ( ప్రజా జ్యోతి )

మండలంలోని కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో శనివారం, ఎఫ్ బి ఫ్రెబ్రికేషన్ పరిశ్రమను యజమాని మురారితో కలసి స్థానిక ఎస్సై సుభాష్ గౌడ్, పరిశ్రమను ప్రారంభించారు. పరిశ్రమ ప్రారంభం వల్ల స్థానికులకు ఉపాధి కల్పిస్తాము వాళ్ళ కుటుంబాలకు ఎంతో ఉపయోగంగా ఉండే పరిశ్రమను ప్రారంభిం చడం సంతోషకరంగా ఉందని పరిశ్రమ యజమాని మురారి అన్నారు. ఎఫ్‌బిఫైవ్‌బి క్రియేషన్ పరిశ్రమ ప్రారంభించడం జరుగు తుందని పరిశ్రమ యజమాని మురారి తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు నూకల రాము యాదవ్, సత్యనారాయణ గౌడ్, నాగరాజు యాదవ్, తుడి యాదగిరి, ఎల్మ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**– సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి**



తొగుట మార్చ్ 01( ప్రజాజ్యోతి ):

మండలంలోని సొసైటీ కార్యాలయంలో చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా సొసైటీ ముందుకు సాగుతుందని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల కేంద్రంలో పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గత ఏడాది ప్రారంభించి ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు. అలాగే ఈ ఏడాది కూడా పొద్దుతి రుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగానే అధికారులు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేసారు. తొగుట మండలం తో పాటు చుట్టుపక్కల మండలాల రైతులు పొద్దుతిరుగుడు ధాన్యాన్ని ఇక్కడికి తీసుకువచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాల న్నారు. రైతులెవరు ప్రైవేటు వ్యాపారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసే వరకు వేచి ఉండాలని సూచించారు. గత సంవత్సరం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులందరూ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని విక్రయించినట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తే రైతుల పక్షాన సొసైటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కృత్య మేళాలో ఆకునూర్ ఎంపీపీఎస్‌కు మొదటి బహుమతి

చేర్యాల ప్రజాజ్యోతి :ద



బోధనో పకరణాల మేళా ను అట్టహాసంగా శని వారం ఘనం గా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా చేర్యాల పెద్ద మ్మగడ్డ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన టీఎల్ఎం మేళాలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలల టీఎల్ఎం మేళాను సిద్దిపేట డీఈఓ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. 32 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సైన్స్, గణిత, ఇంగ్లిష్, ఎన్విరాన్‌మెంట్ సైన్స్ పై రూపొందించిన పలు అంశాలకు చెందిన ప్రయోగాలను, పాఠ్యాంశాల అంశాలను ప్రదర్శిం చారు. గణితంలో ఆకునూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంపీపీఎస్ స్టాఫ్ మొదటి బహుమతి సాధించగా వారికి సిద్దిపేట డీఈఓ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రంతో పాటు జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో చేర్యాల ఎంఈఓ రచ్చ కిష్టయ్య, ఆకునూరు కాంప్లెక్స్ హెచ్ఎం ఎం. అయిలయ్య, ఆకునూరు ఎంపీపీఎస్ హెచ్ఎం మెడిచెల్మి అయోధ్య, ఉపాధ్యాయులు నాగిల్ల శ్యామ్ సుందర్ రెడ్డి, రాధాబాయ్, ప్రేమ్ కుమార్, సమ్మయ్య, నరేష్, రాజయ్య, సరోజినిదేవి, భవాని, తదితరులు పాల్గొన్నారు.

# పంటల బీమా పథకం అమలు చేయాలి

సిద్దిపేట ప్రజాజ్యోతి :




పంట నష్టం జరిగినప్పుడు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించే విధంగా పంటల బీమా పథకం అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు మారెడ్డి రామలింగారెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు మాట్లాడారు. వరి పంటకు దోమపోటు, అగ్గి తెగులు, వడగండ్ల వానలతో కోలుకోలేని విధంగా రైతులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని పంట బీమా అమలు చేయక పోవడం వల్ల అప్పుడు రైతులు ఎంతో నష్టపోయారని గుర్తు చేశారు. పంటల బీమా పథకం అమలులో ఉంటే రైతు ప్రభుత్వం దయదాక్షిన్యాల పైన ఆధారపడాల్సిన అవసరం లేకుండా తన హక్కుగా పూర్తి నష్టపరిహారం పొందుతాడని పంటల బీమా పథకం కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పంటల వల్ల నష్టంతో రైతు ఆత్మహత్యలు ఆగడం లేదన్నారు. రాష్ట్రంలో పంట రుణమాఫీ పూర్తిగా కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా పంట నష్టం జరిగినప్పుడు రైతులను పూర్తి స్థాయిలో ఆదుకునే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు పన్యాల విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, వెంకట్‌రాం రెడ్డి, దేవేందర్ రెడ్డి, మొత్కె లక్ష్మయ్య, యాదం రావు, సంతోష్ రెడ్డి, భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ పోరాటంలో అసువులు బాసిన అమరులకు నివాళులు.

తొగుట మార్చ్ 01( ప్రజా జ్యోతి) :



మండల కేంద్రంలో గౌరవ మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ అభిమాన సంఘం MRPS సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మార్చి 1వ తేదీ శనివారంఅంబేద్కర్ చౌరస్తాలో మాదిగ జాతి కోసం అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3 దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ పోరాట స్పటిమా ఆయన జీవితం జాతికి అంకితం ఇచ్చారని అలాంటి మహా నాయకుడు మాదిగ జాతిలో పుట్టడం గర్వకారణం అని అన్నారు. మాదిగ జాతి ఆత్మ గౌరవ పోరాటంలో అమరులైన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నట్టు తెలిపారు. మందకృష్ణ మాదిగ చేపట్టిన ఎన్నో కార్యక్రమాల లో చురుకుగా పాల్గొంటూ ఆయన పిలుపే శిరోధారంగా భావించి ఎమ్మార్పీఎస్ ఉద్యమం కోసం గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రంలో అనేక కార్యక్రమాలు సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో జరగడం దానికి ప్రతి ఒక్కరు సానుకూలంగా ఉద్యమానికి సమయం కేటాయించడం జతి ప్రతి బిడ్డ బాధ్యత అని గుర్తు చేశారు కార్యక్రమంలో నాయకులు మచ్చ అకారం పరుశురాముడు మాదిగ అకారం నాగరాజు మాదిగ అకారం కృష్ణ అకారం రమేష్ సాయిలు నాగరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో కుళ్ళిపోయిన గుడ్లు





చౌదాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చి 01 :

వికారాబాద్ జిల్లా చౌదాపూర్ మండల కేంద్రంలోని విఠలాపూర్ గ్రామంలో గర్భిణీ స్త్రీలకు,చిన్న పిల్లలకు,బాలింతలకు పౌష్టికాహారం కోసం బాలామృతం పథకం ద్వారా ప్రభుత్వం కోడిగుడ్లను పంపిణీ చేస్తుంది. అలాంటి కోడి గుడ్లు పూర్తిగా కుళ్ళిపోయినా గుడ్లు పంపిణీ చేసిన ఘటన మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. కొన్ని ఏజెన్సీల ద్వారా అంగన్వాడి కేంద్రాలకు కోడి గుడ్లను ప్రభుత్వం సరఫరా చేస్తుంది. విఠలాపూర్ గ్రామంలో గుడ్లను అంగన్వాడీ కేంద్రంలో చిన్నపిల్లలకు పంపిణీ చేశారు. వాటిని ఇంటికి తీసుకు వెళ్లిన గర్భిణీలు గుడ్లను తినడానికి చూడగా గమనించిన గర్భిణీలు వాటిని పగలగొట్టి చూడగా వాటి నుండి దుర్వాసన, అవి కుళ్లిపోయి ఉండడం గమనించిన లబ్ధిదారులు వాటిని అంగన్వాడీ టీచర్ దృష్టికి తీసుకెళ్లగా గుడ్లు అక్కడినుండి వస్తే నాకేం సంబంధం అని గ్రామస్తులకు సమాధానం ఇవ్వడం జరిగింది.ఒకవేళ కుళ్ళిపోయినా గుడ్లను గమనించ కుండా గర్భిణీలు, మా పిల్లలు తింటే మా పిల్లలకు, కుటుంబ సభ్యులకు ఏమైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులు అని గ్రామస్తులు ప్రశ్నించారు. ఈ విషయం పై సంబంధిత అధికారులు గుడ్లు సరఫరా చేసే ఏజెన్సీలు నాణ్యమైన గుడ్లు సరఫరా చేయకపోవడం వలన లేక అంగన్వాడి కేంద్రాల్లో చాలా రోజులుగా నిల్వ ఉంచడం వలన అనే దాని పైన అధికారులు సందర్శించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.అదేవిధంగా ఇప్పటికైనా నాణ్యమైన గుడ్లను పంపిణీ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. నాసిరకమైన కుళ్ళిన గుడ్లు పంపిణీ, సరఫరా చేస్తున్న ఏజెన్సీ పై ఉన్నతాధికారులు చర్యలు తీసు కోవాలని కోరారు.

# తండాల అభివృద్ధికి పెద్దపీఠ వేస్తున కాంగ్రెస్ ప్రభుత్వం





- సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

బషీరాబాద్ మార్చి ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలంలోని మంతన్ గోడ్ తండా సేవాలాల్ గుడి దగ్గర తండాలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారం తో ఎస్టిఎఫ్ ఎనర్జీ ఎస్ 7 లక్షల నిధుల మంజూరు అయిన ఇట్టి నిధులతో శనివారం రోజు సీసీ రోడ్డు పనులకు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ టెంకాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ తండాల అభివృద్ధికి పెద్ద పీఠం వేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు . ప్రజా ప్రభుత్వం లో ప్రతి ఒక్క తండా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అని ఆయన పేర్కొనారు. మండలంలోని అన్ని తండాలకు మరియు గ్రామాలకు అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ సీనియర్ నాయకులు బన్సీలాల్ గోపాల్ భాబ్లు ప్రసాద్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ ఏఎంసి డైరెక్టర్ హనుమంతు నరేష్ రాథోడ్ మరియు నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

- చిత్రపటాలకు నివాళి
- బషీరాబాద్ మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు



బషీరాబాద్ మార్చి 1 ప్రజా

బషీరాబాద్ మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆఫీస్ నందు జిల్లా ఉప అధ్యక్షుడు బి. కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అమరవీరులకు ఘనమైన నివాళి అర్పించడం జరిగింది ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షు కృష్ణ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రవిన్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీ ఎస్ ఉద్యమంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై మాదిగల కు మరియు ఉప కులాలకు విద్య, ఉద్యోగ, సంక్షేమ,రాజకీయ, రంగాల్లో సమాన అవకాశాలు దక్కాలని అలుపెరగని పోరాటం చేసి తమ విలువైన ప్రాణాలను చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించాం.. అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం, సమాజ కోసం గౌరవ మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో మీ యాదిలో.. ఆశయాల దారిలో శ్రమిస్తాం భవిష్యత్ తరాలకు త్యాగాలను చరిత్రగా అందిస్తాం జాతికి నేడు విజయాన్ని సాధించిన వీరులకు మాదిగ జాతి పక్షాన నివాళి అర్పిస్తున్నాం మనం అందుకోసం ప్రతి సంవత్సరం మార్చి 1న మనం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపు కుంటున్నాం కావున ఈ సంవత్సరం మార్చి 1న అన్ని మండల కేంద్రాల్లో ప్రతి గ్రామంలో గణమైన నివాళి అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్య క్రమంలో బషీరాబాద్ మండలం మాజీ ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు కిష్టప్ప మాదిగ మాజీ సర్పంచ్ నర్సిలు మాదిగ మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్య క్షుడు భీమప్ప మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు అంజిలప్ప మాదిగ బాలకృష్ణ మాదిగ, దామర్ చెడ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి కలగకుండా ముందస్తు చర్యలు

- పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం



పరిగి, మార్చి 01 (ప్రజాజ్యోతి):

పరిగి మండల పరిషత్ కార్యాలయాలంలో శనివారం పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశము నిర్వహిం చారు. రానున్న వేసవిలో గ్రామాల్లో, నీటి ఎద్దడి కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీ కార్య దర్శుల కు సూచించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి జాతీయ ఉపాధి హామీ పథకంలో పని కల్పించాలన్నారు. దీనిలో భాగంగా ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. అన్ని గ్రామాలలో ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్యం పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో గ్రామాలలో పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అన్ని గ్రామాలలో ఉపాధి కల్పన మరియు త్రాగునీరు సరఫరాకు సంబం ధించిన ప్రణాళికలు ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపి కరీంపేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మండల పంచాయతీ అధికారి, ఏ పీ ఓ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరులకు ఘన నివాళి

చౌడాపూర్ మండల్ ( ప్రజా జ్యోతి) మార్చి 01 :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు మొగులయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కమిటీ నాయకు లు మాదిగ రిజర్వేషన్ కోసం అమరులైన వ్యక్తులకు ఘనంగా ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుమార్, కొత్తపల్లి చెన్నయ్య, మాసయ్య, ప్రభు, శివ కుమార్, మహేష్ కుమార్, బాలకిష్టయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాదిగ అమరులను స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్న

- చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మొగుళ్లపల్లి మొగులన్న...



చౌడపూర్, మండలం1 మార్చ్ :

ఈరోజు చౌడపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏ బి సి డి వర్గీకరణ కొరకు ఆత్మ బలిదానం చేసుకున్న మాదిగ అమరవీరులను స్మరించుకుంటూ. జోహార్లు అర్పిస్తూ మీ త్యాగాలు వృధా కావు. అని ఈ కార్యక్రమంలో చౌడపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులయ్య, మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి అశోక్ చౌడాపూర్ మండలం అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు,ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు చెన్నయ్య, మాసయ్య,ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్నయ్య, అంబేద్కర్ సంఘాల ప్రధాన కార్యదర్శి కుమార్, మహేష్ వీరాపూర్, విజయ్, అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు బాల కిష్టయ్య, రాములు, సాయిలు, అంబేద్కర్ సంఘాల నాయకులు శివకుమార్, మహేష్, శీను,రాజు, మరియు లక్ష్మయ్య, చెన్నయ్య, నర్సిలు, అంబేద్కర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభు, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## లారీ డ్రైవర్ అరెస్టు రిమాండ్ కు తరలింపు

-మద్యం సేవించి లారీ నడిపినట్లు గుర్తించిన పోలీసులు

-వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి



తాండూర్ మార్చ్ 1 ప్రజా జ్యోతి:

తాండూరు మండలం చెంగోల్ బైపాస్ రోడ్డులో నిర్లక్ష్యం తో మద్యం సేవించి లారీని నడిపి ఇద్దరు వ్యక్తుల మరణానికి కార కుడైన లారీ డ్రైవర్ ను కరన్ కోట్ పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడు తూ శుక్రవారం రోజు మద్యం సేవించి నిర్లక్ష్యంగా లారిని నడపడంతో ప్రమాదానికి గురై ఇద్దరు వ్యక్తులలో గౌడ్ల నర్సిములు, గౌడ్ల గోపయ్య అనే వ్యక్తులు మృతి చెందడంతో కేసు నమోదు చేసుకొని విచారణ జరిపి డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. డ్రైవర్ మైనుదీన్ పై కేసు నమోదు చేసిన అనంతరం కోర్టులో హాజరు పరచి రిమాండ్కు తరలించినట్లు చెప్పారు. మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడిపిన వ్యక్తులను కటకటలోకి పంపక తప్పని హెచ్చరించారు.

## అమరుల త్యాగం వృధా కావద్దు



హుస్నాబాద్, మార్చి 01 (ప్రజా జ్యోతి):

ఎస్సీ వర్గీకరణ కోసం తమ అమూల్యమైన ప్రాణాలు ధారపోసిన మాదిగ అమరవీరుల త్యాగం వృధా కావద్దని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వర్గీకరణ అమలు జరపాలని సీనియర్ అంబేద్కరిస్ట్, మాజీ కౌన్సిలర్ గాదెపాక రవీందర్ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో అమర వీరుల స్మరిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గాదెపాక రవీందర్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ అమలు జరగడం కోసం ఎందరో వీరులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. వారి త్యాగాన్ని మర్చిపోకుండా ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు కొలువురు అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్ల వెంకట స్వామి మాదిగ, కండే సుధాకర్ మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు ముఖ్యర సంపత్ కుమార్, బీసీ సంఘం నాయకులు పిడిశెట్టి రాజు, యాక్టర్ కనకం వెంకట్, అంబేద్కర్ సంఘం నాయకులు కొమ్ముల సంపత్, బెజ్జంకి బాబు, కొడముంజ రవీందర్, కోతి దేవేందర్, వడ్లూరి తిరుపతి, యూత్ అధ్యక్షులు దొబ్బల అనిల్, వేల్పుల మహేందర్, మొలుగూరి సునీత, బెజ్జంకి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ మండల నాయకులు.



రాయపోల్ మార్చి1 ప్రజా జ్యోతి.

మండల కేంద్రం రాయపోల్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రవి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను మనజాతి ఎప్పటికీ మర్చిపోదన్నారు. మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా వర్గీకరణ సాధించామని, వర్గీకరణ సంపూర్ణంగా అమలయ్యేలా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ సారద్యంలో మీ యాదిలో, ఆశయాల సాధనలో ముందుకు నడుస్తామన్నారు. అమర వీరులకు నివాళులు అర్పించిన వారిలో మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్ర నర్సింలు, మాజీ సర్పంచ్ రామొళ్ళ స్వామి, మండల ప్రచార కార్యదర్శి లక్ష్మన్ గ్రామ అధ్యక్షులు తుడుం స్వామి, నాయకులు నర్సింగారావు, స్వామి, కనకయ్య, నర్సింలు, లక్ష్మయ్య, నాగరాజు, అశోక్, నర్సింలు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరగాలి

**-అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇండ్లు**
**-మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వం మాది**
**-ఇందిరమ్మ నమూనా ఇల్లును పరిశీలించిన ఎమ్మెల్యే**
**-పైలెట్ ప్రాజెక్టు కింద చెన్గేస్పూర్ పంచాయతీని ఎంపిక చేసాం**
**-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**





తాండూర్ మార్చ్ 1 ప్రజా జ్యోతి:

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రోజు తాండూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం చెన్గేష్ పూర్ గ్రామానికి చెందిన 144 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పై ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిర ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మొదటి విడతగా లక్ష రూపాయలు రెండో విడతగా మరో లక్ష తదుపరి లక్ష ఇల్లు ముగిసే లోపు ఐదు లక్షల రూపాయలు లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అదేవిదంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా మధ్యవర్తిత్వంతో మోసపోకుండా నేరుగా లబ్ధిదారుడి ఖాతాకే జమ చేసే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందన్నారు. అర్హత ఉండి కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకపోతే అట్టి వ్యక్తుల వివరాలు తన Advanced తేవాలన్నారు. అధికారులతో పరిశీలించి తదుపరి ఇల్లు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగా ఇండ్ల నిర్మాణానికై పూర్తి స్థాయిలో సహాయ సహకరాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అతి త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశం లో డిసిజిబి వైస్ చైర్మ రవి గౌడ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, హౌసింగ్ ఏఈ రహీమ్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగప్ప, నాయకులు వడ్డె శ్రీనివాస్, శ్రీశైలం, మాజీ ఎంపిటిసి రాజకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయభాస్కర్ రెడ్డి, వెంకటేష్, రాజు గౌడ్, ప్రవీణ్ కుమార్ గౌడ్, మల్లప్ప, పలువురు ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు ఉన్నారు.

## సర్ సివి రామన్ పాఠశాలలో విద్యా వైజ్ఞానిక, సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ



హుస్నాబాద్, మార్చి 01 (ప్రజా జ్యోతి):

పట్టణంలోని సర్ సివి రామన్ ఉన్నత పాఠశాలలో విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులచే తయారుచేసిన నమూనాలను, విద్యార్థులు శాస్త్రవేత్తల వేషధారణ ధరించి వారి జీవిత చరిత్ర ఆవిష్కరణలను వివరించారు. ప్రాథమిక తరగతుల విద్యార్థులు గణితం, పరిసరాల విజ్ఞానం, ఆంగ్లం సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులు తయారుచేసిన వివిధ నమూనాలను తల్లిదండ్రులు తిలకించి మాట్లాడుతూ విద్యార్థులలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నూతన పరిజ్ఞానము, సృజనాత్మకత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయత నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న ప్రతిభను, సృజనాత్మకతను పెంపొందించడానికి విద్యా వైజ్ఞానిక

## సిపిఎస్ తో ఉద్యోగుల జీవితాలు దుర్భరం టీఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కురాకుల శ్రీనివాస్




సిద్దిపేట ప్రజాజ్యోతి :

యుపిఎస్ విధానంతో ఉద్యోగుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్లకు తాకట్టు పెడుతుందని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కురాకుల శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిద్దిపేట అర్బన్ మీడియా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ వద్దంటూ రాష్ట్ర వ్యాప్తంగా దశాబ్ద కాలంగా పోరాటం జరుగుతున్నదని కొత్తగా యూపీఎస్ పేరుతో ఉద్యోగుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు తాకట్టు పెడుతుందన్నారు. దీని వల్ల ఉద్యోగుల జీవితాలు మరింత దుర్భరం అవుతాయనీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి గాని ఉద్యోగులకు గాని యుపిఎస్ విధానంతో భద్రత కల్పించబోదని తెలిపారు. యూపీఎస్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలనీ, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని సీపీఎస్ నుంచి యూపీఎస్ కు వెళ్లే విధానాన్ని అదే శాఖ తయారు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వాలను వాటి హక్కులను కాలరాయడమే అవుతుందనీ, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. తెలంగాణ హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో యూ పి ఎస్ పై యుద్ధభేరికి రాష్ట్రంలోని రెండు లక్షల యాభై వేల సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం యూపీఎస్ పై యుద్ధభేరి గోడపత్రికను ఆవిష్కరించారు.

# గ్రోత్ ఎక్స్ 2025 సమ్మిట్‌ను ప్రారంభించిన ఐటీ మంత్రి డి శ్రీధర్ బాబు




– తెలంగాణను ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యమని ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు

శేరిలింగంపల్లి,మార్చి 01 (ప్రజాజ్యోతి):

తెలంగాణ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య యొక్క ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కమిటీ ,మాదాపూర్‌లోని హెచ్ఐసీసీ లో గో డిజిటల్ గ్రో బిజినెస్ అనే థీమ్‌తో గ్రోత్ ఎక్స్ 2025 సమ్మిట్‌ను నిర్వహించింది.కృత్రిమ మేధ యుగంలో దాని అభిర్ధి కోసం సాంకేతికతను ఎలా ఉపయోగించుకోవాలనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించింది.గ్రోత్ ఎక్స్ 2025, మొదటి ఎడిషన్ వేదికలో ముఖ్యంగా జ్ఞాన భాగస్వామ్యం, వ్యాపారం, భాగస్వామ్యాలు, లీడ్ జనరేషన్ మరియు ఆదాయ అవకాశాల కోసం నిర్వహించబడింది.గ్రోత్ ఎక్స్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీ డి. శ్రీధర్ బాబు మరియు తెలంగాణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్,భవానీ ఐఏఎస్.భారత ప్రభుత్వంలోని వాణిజ్య – పరిశ్రమల మంత్రిత్వ శాఖలోని డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ కూడా హాజరయ్యారు. ప్రారంభోత్సవం సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ డిజిటల్ ఆవిష్కరణలు వేగంగా అభిరుద్ధి చెందుతున్నాయి మారుతున్న కాలానికి అనుగుణంగా పరిశ్రమలు కూడా ముందుకు సాగాలి. మన పరిశ్రమలను మనం మార్చుకోవాలి, సాంప్రదాయ విధానాలు పనిచేయవు. అదే సమయంలో, ఈ ప్రయాణంలో సవాళ్లు ఉన్నాయి, ముఖ్యంగా ఎం ఎస్ ఎం ఈ లు, ఎస్ ఎం ఈ లకు.వారికి అనేక పరిమితులు ఉన్నాయి, మూలధనం లేకపోవడం, మార్పు భయం, అవగాహన లేకపోవడం మరియు తయారీ సవాళ్లు మొదలైనవి. తెలంగాణ జాతీయ వృద్ధి రేటుతో సమానంగా లేదా అంతకంటే ఎక్కువ



వేగంతో అభివృద్ధి చెందుతోంది. మా సాఫ్ట్‌వేర్ ఎగుమతులు కూడా ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. జాతీయ సగటు వృద్ధి 8% కాగా, తెలంగాణ 17.98% గా నమోదు చేసింది అని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు – వాణిజ్యం (ఐ – సి) సమాచార సాంకేతిక ఐటి విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, జాగ్గిల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు – ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ రాజ్ పి. నారాయణం, ఇతరులను వారు చేసిన వృద్ధికి మరియు సమాజానికి అసాధారణమైన సేవకు వారు చేసిన కృషికి ఆయన ఈ సందర్భంగా సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రోత్‌ఎక్స్ 2025 సంస్థ చైర్ పంకజ్ దివాన్,తెలంగాణ,హైదరాబాద్ మాచార సాంకేతికత, ఆవిష్కరణలకు రాక్‌స్టార్‌లు అన్నారు.తెలంగాణ ప్రభుత్వ ఆశాజనక భవిష్యత్ చొరవలను ఆయన ప్రశంసించారు.ఈ శిఖరాగ్ర సమావేశం ప్రభుత్వం – విధాన నిర్ణేతలు, పరిశ్రమ, పెట్టుబడిదారులు, స్టార్టప్‌లు, విద్యాసంస్థల సంగమం అని ఆయన అన్నారు. డిజిటల్ తయారీ, ఏ ఐ, డేటా, గోప్యత, కస్టమర్ మరియు వృద్ధి, నైపుణ్యం, ప్రతిభ వంటి అంశాలు సమ్మిట్‌లో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమములో సమ్మిట్‌లో భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ లోని మెయిటీ స్టార్టప్ హబ్ సీఈవో పన్నీర్‌సెల్వం మదనగోపాల్, ఎమర్జింగ్ టెక్, పిడబ్ల్యుసి భాగస్వామి రాజేష్ దుడ్డు, జాగ్గిల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు –ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ రాజ్ పి నారాయణం, అనిర్బన్ ముఖర్జీ, లీడ్ పార్టనర్ ఈ వై ఇండియా హైదరాబాద్‌బీ వైస్ ప్రెసిడెంట్ – హెడ్ – మెంబర్‌షిప్ – ఔట్రీచ్ శ్రీకాంత్ శ్రీనివాసన్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. రవి కుమార్, శ్రీ కెకె మహేశ్వరి, సీనియర్ పి వీ, పివి,ఎఫ్ టి సి సి ఐ మాజీ అధ్యక్షులు, ఎం సి సభ్యులు, ఐ టి స కమిటీ సహ అధ్యక్షులు మరియు సభ్యులు బాల పెద్దిగారి, సివ అనిరుధ్ రావు, మనీష్ గుప్తా, లలిత్ శర్మ, శీతల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జీ హై స్కూల్ 50 శాతం ఫీజు పెంపును నిరసిస్తూ తల్లిదండ్రుల ఆందోళన

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి01(ప్రజా జ్యోతి)

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో గల జీ హై స్కూల్ యాజమాన్యం ఫీజులను 30 శాతం నుండి 50 శాతం వరకు పెంచడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ జీ హైస్కూల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లి దండ్రులు శనివారం రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు.జి హై స్కూల్ నుండి విద్యార్థుల తల్లిదండ్రులు ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ ర్యాలీగా బయలు దేరి విజయవాడ జాతీయ రహదారి వరకు పెంచిన ఫీజులను తగ్గించాలని జి హై స్కూల్ యాజమాన్య వైఖరికి నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచిన ఫీజులను తగ్గించాలని యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరవ తరగతి విద్యార్థుల ఫీజును 66 వేల రూపాయలు నుండి98 వేలకు, 9వ తరగతి తరగతి విద్యార్థుల ఫీజును 78 వేల రూపాయల నుండి లక్ష 16 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, స్లాబు విధానం అమలు చేస్తున్నామంటూ ఒక్కో తరగతి నుండి ఒక్కో విధంగా ఫీజు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల



తల్లిదండ్రుల కష్టార్జితాన్ని జలగల్లా పీల్చిసొమ్ము చేసుకుంటున్నారని మండి పడ్డారు. ఫీజుల పెంపు విషయాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదనివారు వాపోయారు. ఇప్పటి కైనా విద్యాశాఖ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులలో నైపుణ్యతను మెరుగుపరచుకోవడానికి సైన్స్ ఫెయిర్ లు దోహదం చేస్తాయి

– జగద్గిరిగుట్ట సిఐ నరసింహా

కూకట్ పల్లి, మార్చ్ 01 (ప్రజా జ్యోతి) :



విద్యార్థినీ, విద్యార్థులలో నైపుణ్యతను మెరుగుపరచుకోవడానికి సైన్స్ ఫెయిర్ లు దోహదం చేస్తాయని జగద్గిరిగుట్ట సిఐ నరసింహా అన్నారు.శనివారం కూకట్ పల్లి శుభోదయ కాలనీ ఎస్ ఆర్ డి జి పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ కు జగద్గిరిగుట్ట సిఐ నరసింహా ముఖ్యఅతిథిగా పాల్గొని సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించారు. పాఠశాల విద్యార్థుల చే ఏర్పాటు చేసిన ప్రదర్శను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థులలో నైపుణ్యం పెరగడానికి దొహదం చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గాయకులు దరువు అంజన్నను పరామర్శించిన రాయపోల్ వాసులు



రాయపోల్ మార్చి1 ప్రజా జ్యోతి

ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు. ప్రముఖ కళాకారుడు దరువు అంజన్న తల్లి కమ్మరి లలితమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని శనివారం రాయపోల్ గ్రామస్తులు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా లలితమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీడీలు చేసుకుంటూ పిల్లలు చదివిపిస్తూ ఎంతో కష్టపడి. గ్రామస్తులతో కలగోలుపుగా ఉండి గ్రామస్తులు ఆదరాభిమానాలు పొందిన లలితమ్మ మృతి పట్ల గ్రామస్తులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి. మండల ఎమ్మార్పీఎస్ నాయకులు తుడుం నర్సింగ్ రావు. ప్రకాష్ స్వామి స్వామి. ప్రశాంత్. జోసఫ్. తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్స్ అండ్ జేసిబి ఓనర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :

కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ట్రాక్టర్స్ అండ్ జేసిబి ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకు న్నారు. నూతన అధ్యక్షులుగా వేముల కనకయ్య, ఉపాధ్యక్షులుగా పుట్ట మల్లేశం, దోమల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా అక్బర్, కోశాధికారిగా చిలుముల పరశురాములు, గౌరవ అధ్యక్షులుగా చిలుముల శివకుమార్, తిరుపతి స్వామి, సహాయ కార్యదర్శిగా ఉసుగూరి జైపాల్, సలహాదారులుగా పుట్ట కనకయ్య, పంజ కనకయ్య, తుప్పుడు మల్లేశం, మోతుకు ఆంజనేయులు, కొరిమి శ్రీశైలంలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో శ్రీరాములు, తుప్పుడు చంద్రం, కుసుంబ శ్రీను, జేశెట్టి సురేష్, నర్సింలు, మిద్దె సురేష్, రొద్ద శేఖర్, జక్కుల కనకయ్య, జగపతి నర్సింలు, వెంకటేష్, రోడ్డ మల్లేశం, కుసుంబ యాదగిరి, బుర్గుల రాజు, కొరిమి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**
పవిత్ర రంజాన్ మాసం ప్రారం భం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు శుభా కాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం లో నిర్వహించే ఉపవాస దీక్షలు,దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షిం చారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరి ంచిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తు ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని అన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుంది అని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసు కోవాలన్నారు.

## ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది

**– కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, మార్చ్ 01 (ప్రజా జ్యోతి) :**
ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండ దండగా ఉంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నేటి నుంచి ప్రారంభం కానున్న పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మసీదుల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా కోరుతూ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం, సోదరులు పెద్ద ఎత్తున శనివారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో రమేష్ ని కలిశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో మసీదుల వద్ద అవసరమైన విద్యుత్తు, తాగు నీరు రహదారులు, పారిశుద్ధ్యం వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలగనివ్వ బోమన్నారు. ప్రభుత్వ సహాయంతో పూర్తి స్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎక్కడ రాజు పడే ప్రసక్తే లేదు

**– హెచ్ఎండిఏ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, మార్చ్ 01 (ప్రజా జ్యోతి) :**
ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో ఎక్కడా రాజపడే ప్రసక్తే లేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో హెచ్ఎండిఏ అధికారులతో పార్కులు, చెరువుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా కాముని చెరువు, మలేషియన్ టౌన్షిప్ వద్ద ఐదు ఎకరాలు, అలాగే 15వ ఫేస్ చిత్తారమ్మ టెంపుల్ దగ్గర ఖాళీ స్థలము, 9వ ఫేస్ లోని 2 ఎకరాల ఖాళీ స్థలాన్ని హెచ్ఎండిఏ పరిధిలో తీసుకుని అభివృద్ధి పరచాలని సూచించారు. అంతే కాకుండా, సున్నం చెరువు, నల్ల చెరువు కూడా అభివృద్ధి చేయాలని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు తగిన సూచనలు చేసి వాటి భద్రత కూడా పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని తెలిపారు. గతంలో నిర్మించిన పార్కుల అభివృద్ధి నేడు కుంటు పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ అధికారులు, కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబియా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ పగడాలు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మరణించిన కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కూకట్ పల్లి, మార్చ్ 01 (ప్రజా జ్యోతి) :**
కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని "శ్రీ శక్తి ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్"కంపెనీలో గత కొన్ని సంవత్సరాలుగా కృష్ణారావు అనే కార్మికుడు పని చేస్తూ ఉండేవాడు. కార్మికుడు ఆ కంపెనీలో పనిచేస్తుండగా ప్రమాదశవత్తు గుండెపోటు రావడం తో అక్కడి కంపెనీ యజమాన్యం దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లగా అతను చనిపోయాడని డాక్టర్లు నిర్ధారించారు. కృష్ణారావు కుటుంబ సభ్యులు సారి షాక్ గురై అతని భార్య పిల్లలు కుటుంబ సభ్యులందరూ గుండె పగిలేలా బాధపడ్డారు. కంపెనీ యాజమాన్యం కృష్ణారావు అనే కార్మికునీ కుటుంబానికి తగిన న్యాయం చేయక పోవడంతో, కార్మికులకు ఎవరైతే న్యాయం చేస్తారని తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్,కు స్థానికంగా ఉన్న నాయకులను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన రవి సింగ్ స్థానిక బిజెపి నాయకుడు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మాజీ చైర్మన్ నవీన్ రెడ్డి, తో కలిసి మేనేజ్ మెంట్ తో మాట్లాడి చనిపోయిన కార్మికుని కుటుంబానికి తగిన న్యాయం జరగాలని వాళ్ళ కుటుంబ సభ్యులకు నష్టపరిహారం ఇప్పించాలని పలుమార్లు యజమాన్యంతో చర్చించి రూ. 9,00,000/- లక్షల రూపాయలు ఇప్పించారు. మరణించిన కార్మికుడు కృష్ణారావు కుటుంబ సభ్యులు మాకు న్యాయం చేసిన మీ పెద్దలందరికీ మా కుటుంబ సభ్యుల తరపున ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు ఉగోరా అవార్డులు అత్యుత్తమ (అంద) విద్యార్థినికి ఉగోరా అవార్డు

**– మెరిట్ విద్యార్థిని కే. దివ్యకు అందజేసిన ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్య వెంకట్**

**– మిర్యాలగూడలో బి కిరణ్ కు నగదు బహూకరణ**



**కూకట్ పల్లి, మార్చ్ 01 (ప్రజా జ్యోతి) :**
ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల గోపాలరావు (ఉగొరా) జన్మదినం సందర్భంగా ఇద్దరు మెరిట్ విద్యార్థులకు నగదు పారితోషకానంద చేశారు. ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో చదువుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు (ఉగొరా) నగదు అవార్డులు అందజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ చదువుతున్న బి.ఏ లో ఉత్తమ మార్కులు సాధించిన కే దివ్యకు ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ కళాశాల ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి నగదు పారితోషికానందించిన ప్రజా ఆలోచన వేదికను అభినందించారు. విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సహించి నట్లయితే మరింతగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో పొలిటికల్ సైన్స్ ఇన్చార్జ్ డాక్టర్ నాగుల వేణు మాట్లాడు తూ కంటి చూపు సరిగా లేకపోయినా సాధారణ విద్యార్థుల కంటే అత్యధిక మార్కులు సాధించిన కే దివ్య మిగతా విద్యార్థులు అందరికీ ఆదర్శం అన్నారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ మాట్లాడుతూ ప్రజా ఆలోచన వేదిక గత 48 సంవత్సరాలుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వస్తుందని అందులో భాగంగానే ఉత్తమ మార్కులు సాధించిన పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి ఉప్పల గోపాలరావు (ఉ గోరా) పేరిట నగదును అందజేయడం జరుగుతుందని వివరించారు. భవిష్యత్తులో మా ప్రజా ఆలోచన వేదిక సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం కే దివ్య ను ప్రత్యేకించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఆలోచన వేదిక సభ్యులు సముద్రాల కిరణ్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కరుణాకర్ అకాడమీ కోఆర్డినేటర్ సాయి కొండలు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఏ.వి శర్మ, అధ్యాపకులు జలీల్, ప్రవీణ్ రెడ్డి, పద్మా, మంజుల, గోపాల్, డాక్టర్ లక్ష్మణ్, ఉషారాణి, దశమ్మ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మిర్యాలగూడలో ఉప్పల గోపాలరావు స్వస్థలమైన మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన బి. కిరణ్ కు 5000 నగదు పారితోషకం అందించారు. కార్యక్రమం లో మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్, ప్రజా ఆలోచన వేదిక ప్రతినిధి పందిరి శేఖర్, అధ్యాపక బృందం మాధవి, జోత్స్న, జి సంధ్యారాణి, కే అరుణ, కే. సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో వసతుల కల్పనే ధ్యేయం: ఎమ్మెల్యే గాంధీ, రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,మార్చి 01 (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ పాఠశాలలో రూ. 78 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, కార్పొరేటర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము విద్యా, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ లో భాగంగా ఎమ్మెల్యే ఎస్ డి ఎఫ్ (రాష్ట్ర సమగ్ర శిక్షఅభియాన్) నిధులు ద్వారా జెడ్ పి హెచ్ స్ శేరిలింగంపల్లి పాఠశాలలో నిర్మించిన అదనపు ఆరు తరగతి గదులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపూడి గాంధీ, ఎంఈఓ వెంకటయ్య, పలువురు ప్రముఖులు, నాయకులతో కలిసి అదనపు తరగతి గదులను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం వారు మాట్లాడుతూ చూడ ముచ్చటైన తరగతి గదులు, క్లాస్ రూమ్‌లో డ్యూయల్ డెస్క్‌లు, విద్యుత్తు వెలుగులు, పరిశుభ్రమైన టాయిలెట్లు, స్వచ్ఛమైన మంచినీళ్ల ట్యాంకులు, వంటగదులు భోజనశాల లు, వాకింగ్ ట్రాక్లు చుట్టూ ప్రహరీలు ఇలా అనేక సకల సదుపాయాల తో విద్యార్థులు ఏకాగ్రతతో నిశ్చింతగా చదువులు కొనసాగించ చేందుకు అవసరమైన ఆహ్లాదకర వాతావరణాన్ని పెంచిపెడుతున్నాయని అన్నారు. పిల్లల చదువులకు సరికొత్త భరోసాను అందిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. అందులో భాగంగానే విద్యార్థులకు ఉపయోగకరమైన అవసరమైన అదనపు తరగతి గదులను త్వరితగతిన నిర్మించి, వారికి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. విద్యార్థుల ంతా చరవాణిలు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వసతి సౌకర్యాలు సద్వినియోగించుకొని మంచి మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలని చెప్పారు. ప్రతి ఒక్కరు లక్ష్యంతో కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీవీస్ ఈ డబ్లు ఐ డి సి, ఈఈ రాంకుమార్, డిఈ కలీముద్దీన్, ఏఈ శ్యామ్ ప్రసాద్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, పాండు ముదిరాజ్, రవీందర్, సయ్యద్ నయీమ్, ఉపాధ్యాయులు కరుణ, వీరేశం, ఆంజనేయులు, పద్మావతి, విజయ, పద్మకుమారి, సూర్యప్రభ, శ్రీనివాసులు, కిషోర్, సుజాత, పద్మావతి, విద్యార్థులు, స్థానిక కార్యకర్తలు గణేష్ ముదిరాజ్, మల్లేష్, నటరాజ్, మహేందర్ సింగ్, సలీం, మహిళా నాయకురాళ్లు కుమారి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# ‘టెడ్ ఎక్స్ అనురాగ్ యూ-2025’ను నిర్వహించిన అనురాగ్ యూనివర్సిటీ



**ముషీరాబాద్, మార్చి 01 (ప్రజా జ్యోతి) :**


అనురాగ్ యూనివర్సిటీ టెడ్ ఎక్స్ అనురాగ్ యూ-2025కి ఆతిథ్యమిచ్చింది. విభిన్న రంగాలకు చెందిన ఆలోచనాపరులు, ఆవిష్కర్తలు, నిపుణులను ఒకచోట చేర్చింది. 'నెక్స్ట్ ఈజ్ నౌ' అనే థీమ్ చుట్టూ కేంద్రీకృతమై, వక్తలు సైయెంట్ వ్యవస్థాపకుడు డా.బివిఆర్.మోహన్ రెడ్డి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అక్కినేని అమల, మాజీ ఐఏఎస్ డా.జయప్రకాష్ నారాయణ్ సాంఘిక సంస్కరణ, సాంకేతికత, వ్యవస్థాపకత, కళలకు సంబంధించిన అంశాల గురించి ప్రేక్షకులతో మాట్లాడారు. విద్యను విప్లవాత్మకంగా మార్చడం, నాయకత్వాన్ని పునర్నిర్మించడం నుండి సృజనాత్మకత, సుస్థిరత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను పెంచడం వరకు చర్చలు నిర్వహించారు. కార్యక్రమంలో డెలాయిట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ మోమిడి, ఆంసాట్ టెక్నాలజీస్ సీఈఓ రిద్దీష్ సోనీ, వీడియో సృష్టికర్త అగ్నివ్ వినోద్, శాండిల్య పిసాపాటి, కార్తీ సుబ్బరామన్, నిష్ఠ యోగేష్ పాల్గొన్నారు.

# ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ బీ2బీ ఎక్స్‌పో

**– శక్తి అవార్డులతో మహిళా వ్యాపారులకు సత్కారం**

**శేరిలింగంపల్లి,మార్చి 01 (ప్రజాజ్యోతి):**

మహిళా వ్యాపారులకు కొత్త అవకాశాలు అందించడమే లక్ష్యంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (సీఓడబ్ల్యుఈ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (డబ్ల్యుఐఎస్ఈ), బీ2బీ ఎక్స్‌పో 2025 గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో రెండో రోజూ కొనసాగింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసీ) ఛైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి,అతిథిగా ఎంఎస్ఎం ఈ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుంచు గ్లోరీ స్వరూప హాజరయ్యారు. సీఓడబ్ల్యుఈ జాతీయ అధ్యక్షురాలు లలితా ఆలూరి, సీఓడబ్ల్యుఈ వ్యవస్థాపక డైరెక్టర్ సుమన్ కుమార్ పాల్గొన్నారు. శనివారం ఈ సదస్సు సస్టైనబిలిటీ, సర్క్యులర్ ఎకానమీ, గ్రామీణ ఎంట్ర ప్రెన్యూర్షిప్, మహిళా పారిశ్రామికవేత్తల కోసం గ్లోబల్ మార్కెట్ అను సంధానం అనే అంశాలపై దృష్టి సారించింది. ఈ సెషన్లు ప్రాక్టికల్ లెర్నింగ్, మహిళా వ్యాపారులను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లే నెట్‌వర్కింగ్ అవకాశాలు అందించాయి. వ్యాపార వృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై ప్యానెల్ చర్చలు జరిగాయి. సర్క్యులర్ ఎకానమీ రిడ్యూస్, రీసైకిల్, రీయూజ్, రీడిజైన్ అనే అంశంపై జరిగిన చర్చను టోఫ్వివాల్ కేబుల్స్ డైరెక్టర్ – క్రాఫ్ట్ ఎట్సెటెరా ఆర్గానిక్స్ వ్యవస్థాపకురాలు నిధి టోఫ్వివాల్ నిర్వహించారు. ఈ ప్యానెల్‌లో ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ వ్యవస్థాపకురాలు కరుణా గోపాల్ వర్తకవి, సిడ్బీ (స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) సీజీఎం డాక్టర్ రవీంద్ర కుమార్ సింగ్, యూఎన్సీసీ (స్పెయిన్) మాజీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఓవైస్ సర్మద్, నవరత్నం ఈకో ప్రొడక్ట్స్ (యూఎస్ఏ) సహ వ్యవస్థాపకురాలు గీతా వంగరి తదితరులు పాల్గొన్నారు. గ్లోబల్ టు రూరల్ – లెర్నింగ్స్, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్' సెషన్‌ను ఆఫీస్ రిపబ్లిక్ సహ వ్యవస్థాపకురాలు గీతా రావు నిర్వహించారు. ఈ చర్చలో యూఎస్ఏలోని స్కోర్.ఓఆర్జీ మాజీ అధ్యక్షురాలు ఉషా గోపాలరత్నం, 24 మంత్ర వ్యవస్థాపకుడు, ఎండీ శీలం రాజశేఖర్ రెడ్డి, వైబ్రంట్ ఇండియా వ్యవస్థాపకుడు, అంతర్జాతీయ వ్యాపార–ఎగుమతుల సలహాదారు డాక్టర్ జగత్ షా, చెన్నైకి చెందిన సమన్వయ సోషల్ వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ రామ్ సుబ్రమణియన్ ఒరుగంటి ఉన్నారు.వీరు ప్రపంచ స్థాయి పురోగతులను గ్రామీణ ఎంట్రప్రెన్యూర్షిప్‌కు అనుసంధానం చేయడం ద్వారా సమగ్ర ఆర్థికాభివృద్ధిని ఎలా సాధించవచ్చో చర్చించారు. 'గ్లోబల్ సప్లయ్ చైన్స్‌కు ఎస్ఎంఈలు సిద్ధం కావడం' అనే సెషన్‌ను వ్యాపార కోచ్,స్వతంత్ర మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్,అదానీ గ్రూప్ మాజీ జాయింట్ ప్రెసిడెంట్ సుధాకర్ బుదరాజు నిర్వహించారు.ఈ చర్చలో జెమ్ పోర్టల్‌కు చెందిన రవి వర్మ,ఐమూవ్ రెప్రెజెంటేషన్ హెడ్ అరుణాచలం కార్తికేయన్,ఫిలిప్పీన్స్‌కు చెందిన ఆర్టీస్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ప్రతినిధి రూబీలిన్ హెర్నాండెజ్ మాట్లాడారు.స్మాల్ అండ్ మిడ్సైజ్ ఎంటర్‌ప్రైజెస్ గ్లోబల్ ప్రమాణాలకు తగిన విధంగా అభివృద్ధి చెందడం,అంతర్జాతీయ సరఫరా భాగస్వాములు కావడం కోసం తీసుకోవాల్సిన వ్యూహాలను వివరించారు.




# 14వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు శాశ్వత భవన నిర్మాణానికి కృషి

**– హైకోర్టు జస్టిస్ పి.శ్యామ్ కోషి హామీ**



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 01(ప్రజా జ్యోతి)**

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ 14వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు తాత్కాలిక భవనం వలన ఇబ్బందులు తలెత్తుతున్నాయని శాశ్వత కోర్టు భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలంగాణ హైకోర్టు జస్టిస్ పి.శ్యామ్ కోషి హామీ ఇచ్చారు.14వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయవాదుల కోసం అడ్వకేట్ కో-ఆపరేటివ్ సొసైటీ వారి నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన బార్ అసోసియేషన్ హాలు ప్రారంభోత్సవానికి హైకోర్టు జస్టిస్ పి.శ్యామ్ కోషి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొద్దు బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైకోర్టు జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగ రావులతో కలిసి ఆయన మాట్లాడుతూ కోర్టు పనుల నిమిత్తం వచ్చే క్లైంట్స్ సౌకర్యార్థం మరుగు దొడ్లు మూత్రశాలల ఏర్పాట్లు చేయు స్థామని, కోర్టు పరిధిలో అధిక కేసులు పెండింగులు ఉండడం తో కేసుల సత్వర పరిష్కారం కోసం నూతన జడ్జిల నియామకం చేపడ తామని ఆయన తెలిపారు. అనంతరం హైకోర్టు జస్టిస్ శ్యామ్ కోషితో పాటుగా హైకోర్టు జస్టిస్ విజయసేన్ రెడ్డి, నందికొండ నర్సింగ్ రావు,రంగారెడ్డి జిల్లా జడ్జి శశిధర్ రెడ్డిలను హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొద్దు. బిక్షపతి గౌడ్ శాలువా తో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జి ఎస్.శశిధర్ రెడ్డి, న్యాయవాదుల పరస్పర సంఘం అధ్యక్షులు పిల్లర్ శెట్టి శ్రీనాథ్ టీం సభ్యులు, హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ సెక్రటరీ సంతోష్ కుమార్ గౌడ్ టీం సభ్యులు, స్థానిక జడ్జి సాల్మ ఫాతిమా, బార్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్, అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## కూకట్ పల్లి ఎస్ఆర్ డిజి స్కూల్లో సైన్స్ ఎక్స్పో




కూకట్ పల్లి, మార్చి 01 (ప్రజా జ్యోతి) :

చదువుకునే వయసు నుండి విజ్ఞానంతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు నేర్పించాలని ఎస్ఆర్ డిజి స్కూల్ నిర్వాహకులు వెల్లడించారు. కూకట్ పల్లిలోని క్యాంపస్ లో శాస్త్ర పరిజ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు సైన్స్ ఎక్స్ పో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్.ఆర్. డీ.జీ స్కూల్ డీజీఎం అరుణ రెడ్డి, జోనల్ ఇంచార్జ్ గిర్వాణి హాజరై సైన్స్ ఎక్స్ పో ను ప్రారంభించారు. ఈ ఎక్స్ పో ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను బయటకు తీసే అవకాశం లభిస్తుందని అదే విధంగా వారి ఆలోచించే విధానంలో సైతం మార్పులు కలుగుతాయని అన్నారు. ఈ ఎక్స్ పోలో ప్రత్యేక ఆకర్షణగా బుర్రకథ విద్యార్థులు చెప్పడంతో ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి లోనయ్యారు. అంతరిస్తున్న కళను విద్యార్థులు వారి మాటల్లో వివరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పూర్వం ఊర్లల్లో బుర్రకథ ప్రత్యేక సంస్కృతిలను సంతరించుకొని విరాజిల్లిందని ప్రస్తుతం అది చెప్పే వారే కరువయ్యారని వ్యాఖ్యానించారు. తమ పాఠశాలలో విద్యతోపాటు అన్ని రకాల సంస్కృతి సాంప్రదాయాలను పిల్లలకు అలవరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయురాలు శ్వేత, ఏజీ ఎమ్ బిల్లీ గ్రామ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దామరగిద్ద గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక కృషి

- దామరగిద్ద మాజీ సర్పంచ్ వెంకటేశం గుప్తా
- ఎమ్మెల్యే సహకారంతోనే గ్రామంలో సిసి రోడ్లు పనులు ప్రారంభం



చేవెళ్ల మార్చి 01(ప్రజా జ్యోతి):

గ్రామాల అభివృద్ధికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రత్యేక కృషి చేస్తున్నారని దామరగిద్ద మాజీ సర్పంచ్ వెంకటేశం గుప్తా అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపాలిటీలోని దామరగిద్ద వార్డులో సిసి రోడ్డు పనులను మాజీ సర్పంచ్ వెంకటేశం గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామరగిద్ద లో సీసీ రోడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు కు కృషిచేసిన ఎమ్మెల్యేకు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే యాదయ్య కృషి ఎంతో ఉందన్నారు. దామరగిద్ద గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాల నర్సింలు, అంజయ్య, అనిల్, బోడ రామయ్య, మల్లేష్, శేఖర్, స్వామి, భీమ్ రాజ్, కుమార్, వెంకట్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు రాందేవ్ రావు హాస్పిటల్ లో డర్మాటలజీ, ఈఎన్ టి ఉచిత క్యాంప్

- ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి...రాందేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు

కూకట్ పల్లి, మార్చి 01 (ప్రజా జ్యోతి) :

నేడు రాందేవ్ హాస్పటల్ లో ధర్మటాలజీ ఇఎన్ టి ఉచిత మెగా క్యాంప్ నిర్వహించబోతున్నామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాందేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు అన్నారు. సమాజ ఆరోగ్య భద్రత విషయంలో రాందేవ్ రావు హాస్పిటల్ ముందదుగులో ఉందని దర్మాటలజీ, ఈఎన్ టి క్యాంప్ ఉచితంగా నేడు ఉదయం 9గంటల నుండి 2గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ క్యాంప్ లో చెవి నొప్పి, వినికిడి నష్టం, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు మూసుకుపోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేదు శ్వస, అలర్జీలకు ఈ ఎన్ టి సర్జన్స్ డాక్టర్ శ్వేత ఎంబిబిఎస్, ఎం ఎస్ ఈ ఎన్ టి (గోల్డ్ మెడలిస్ట్), డాక్టర్ డి. లావణ్య ఎంబిబిఎస్, ఎం ఎస్ ఈ ఎన్ టి ల్యాబ్ నిర్వహిస్తామన్నారు. డాక్టర్ల సలహామేరకు స్లీప్ స్టడీ 10000ఐ - 2500 సీటి, 5000ఐ-1000 చేయబడును. మొటిమలు, బొల్లి మచ్చలు, మంగు మచ్చలు, గజ్జి, తామర, ఇతర మచ్చలు, దురదలు, దద్దుర్లు, అలర్జీలు, జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పేను కొరకడం, గోరు చుట్టు ఇన్ఫెక్షన్ లకు ఉచితంగా డాక్టర్ సి. స్వాతి ఎంబిబిఎస్, డిడి వివిఎల్, ఫ్- జి యు హెచ్ ఎస్, డాక్టర్. కే. శ్రీహర్ష ఎండీ, ( డి ఆర్ ఎల్) లతో పరీక్షలు చేయబడును. డాక్టర్ల సలహామేరకు సీబీపీ, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పిటిఎ, ఐఎంపి, ఓఏఈ ఉచితంగా చేస్తామని తెలిపారు. వినికిడి పరికరాలు మీద ప్రత్యేక డిఎం క్యాంప్ ఉంటుందని డాక్టర్ యోబు తెలియజేసారు. ఈ ఉచిత క్యాంప్ డాక్టర్ కమలాకర్ ఎండీ, విక్రందేవ్ రావు, మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు.



## అన్నదానం మహా గొప్ప పుణ్యకార్యం జీనియా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ వారసుడు మన్నే నాగ ఫణింద్ర

- భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ

శామీర్ పేట్, మార్చి 01 (ప్రజా జ్యోతి)

అన్నదానం మహా ప్రసాదం అని అన్నదానం చేయడం ద్వారా ఎంతో పుణ్యం లభిస్తుందని పారిశ్రామిక వేత్త, జీనియా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ వారసుడు మన్నే నాగ ఫణింద్ర అన్నారు. పారిశ్రామిక వేత్త, జీనియా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కీ.శే. మన్నే సుబ్రహ్మణ్యం ఇటీవల కాలంలో స్వర్గస్తులయ్యారు. మూడుచింతల పల్లి మండలం ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం అభివృద్ధి కీ వారు చేసిన సేవలను గుర్తిస్తూ ,వారి జ్ఞాపకార్థంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి వారసుడు మన్నే నాగ ఫణింద్ర ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. ఎన్ని దానాలు చేసినా కడుపు నింపే అన్నదానం కు ఏది సరితూగదన్నారు.ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలన్నారు.ఇలాంటి దైవ కార్యక్రమాలు చేసే అవకాశం కలగడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సుదూర ప్రాంతాల నుంచి దైవ దర్శనం కోసం వచ్చే భక్తుల ఆకలి తీర్చేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంత్ రెడ్డి, భరత్ రెడ్డి, గ్రామస్తులు,భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- చేవెళ్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఉరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ
- చేవెళ్లలో మాదిగ అమరవీరులకు ఘన నివాళు లు

చేవెళ్ల మార్చి 01(ప్రజా జ్యోతి):

మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని వారి త్యాగ ఫలితమే నేటి ఎస్సి వర్గీకరణ అని ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మాదిగ అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ పూలే విగ్రహాల ముందు దండోరా ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 సంవత్సరాల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వాలతో పోరాటం చేస్తున్న క్రమంలో అనేకమంది మాదిగలు అమరులైనారని అందులో అనంతపూర్ జిల్లా నుండి రవి, గాంధీభవన్ ఘటనలో పొన్నాల సురేందర్ దామోదర్ కలెక్టర్ ఆఫీస్ ముట్టడిలో భాగంగా భారతక్క రాజన్న, ఎల్లన్న పెద్దోడా ప్రకాష్ అమరులైనారని వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. వారి త్యాగ ఫలితమే కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎబిసిడి వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు వారి త్యాగ ఫలితం అన్నారు. ఏబిసిడి వర్గీకరణను మాదిగ మాదిగ ఉపకులాలు రానున్న రోజుల్లో పొందుతారని అన్నారు. వర్గీకరణ లక్ష్యంగా అసువులు బాసిన అమర వీరులకు జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల విలేజ్ అధ్యక్షుడు యాదయ్య, ఊరెళ్ళ విలేజ్ అధ్యక్షుడు గంగారం నరేష్, గొల్లపల్లి విలేజ్ అధ్యక్షుడు గాజుల గూడా వెంకటేష్, మల్కాపురం విలేజ్ అధ్యక్షుడు శాంతి కుమార్, దామరగిద్ద విలేజ్ అధ్యక్షుడు చందు, అల్లవాడ విలేజ్ అధ్యక్షుడు శివగల విజయ్ కుమార్, గుండాల విలేజ్ అధ్యక్షుడు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# బాలికలు కామాంధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి01(ప్రజా జ్యోతి)**

కామంతో కళ్ళు మూసుకుపోయి మానవతా విలువలను మరచి కొందరు కామాంధులు అభం శుభం ఎరుగని బాలికలపై అఘాయిత్యాలకు అత్యాచారాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వారిపట్ల ప్రతి విద్యార్థిని అప్రమత్తంగా ఉంటూ వారి కదలికలను గుర్తించాలని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ విద్యార్థినిలకు విలువైన పలు సూచనలు అందించారు.హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజు వనస్థలిపురం లోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్గనైజేషన్ ఫైండర్ ప్రెసిడెంట్ గొట్టిముక్కల మాధవాచారి విచ్చేసి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి సమాజంలో ఎందరో విద్యార్థినిలు కామాంధుల కబంధ హస్తాల్లో చిక్కుకొని తమ జీవితాలను తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఇలాంటి వారి బారిన పడకుండా ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలో అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఏ విధంగా స్పందించాలో ఆయన పలు సూచనలు అందించారు. అనంతరం మాధవాచారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను వారి పరిధిలో వారు తెలుసుకోవలసిన అవసరం ఉన్నదని, విద్యకు క్రమశిక్షణ ఆభరణం వంటిది అని నైతిక విలువల గురించి విద్యార్థులకు ఆయన క్లుప్తంగా



వివరించారు. అవగాహన సదస్సు కార్యక్రమానికి తమ సహాయ సహకారాలు అందించి విచ్చేసిన పాఠశాల యాజమాన్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శినల్ల మహేందర్ రెడ్డి సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన విద్యార్థులకు వ్యక్తిత్వ భౌతిక మానసిక ఆధ్యాత్మిక వికాసానికి ఆలంబనగా నిలిచే రేపటి పౌరులు అనే గ్రంధాన్ని ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి అన్నపూర్ణ ఆర్గనైజేషన్ మహిళా అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి ఆర్గనైజేషన్ వర్కింగ్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ బాణాల ప్రేమలత కార్యదర్శి పిట్టగడప రాణి శ్రీదేవి ఆర్గనైజేషన్ ఆఫీస్ సెక్రెటరీ బైరి మురళీకృష్ణ యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రెటరీ వాకిటి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన ఉపేందర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, మార్చ్ 01 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్, విద్యుత్,స్ట్రీట్ లైట్స్ ఇతర విభాగం అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమిష్టి కృషితో శేరిలింగం పల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని, కొత్త ప్రతిపాదనలు తీసుకు రావాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని,అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, రోడ్లు, డ్రైనేజి, మంచినీటి వసతి, విధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేయాలని అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్లు వేయాలని తెలియచేశారు. నాలల విస్తరణ పనులను వేగవంతం చేయాలని, పనుల లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా




చర్యలు తీసుకోవాలని, నాలల విస్తరణ పనులు వేగవంతం చేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియజేశారు. ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ రహిత సమాజం కోసం ట్రాఫిక్ మెరుగుదల పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రత్యేక డ్రైవ్ పెట్టి ఫూట్ పాత్‌ల అక్రమాలను తొలగించాలని, ఫూట్ ఫాత్ ఆక్రమించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని, బాటసారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, ప్రజలకు మెరుగైన సుఖవంత మైన ప్రయాణానికి బాటలు వేస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ ఈ శంకర్ నాయక్, ఈ ఈ జి కె దుర్గ ప్రసాద్, డి ఈ ఆనంద్ , టౌన్ ప్లానింగ్ అధికారులు శేరిలింగంపల్లి జోన్ సిటీ ప్లానర్ శ్యామ్ కుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ తులసి రామ్, ఏసీపీ వేంకట రమణ, టీపీఎస్ రవీందర్, టి పి ఎస్ జిషాన్ ఎలక్ట్రిసిటీ స్ట్రీట్ లైట్స్ ఈ ఈ మల్లికార్జున్, డి ఈ కవిత ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన శ్రీ చైతన్య ఖల్సా బ్రాంచ్

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి01(ప్రజాజ్యోతి)**




భవిష్యత్తులో శాస్త్రీయ రంగంలో ఎన్నో అద్భుతాలను సాధించవలసిన ఆవశ్యకత ప్రతి విద్యార్థి పై ఉన్నదని ఆ దిశగా విద్యార్థులు ప్రతిన భూని ముందడుగు వేయాలని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ ఏరోనాటిక్స్ ఫేస్ సెంటర్ అమెరికా వారు నిర్వహించే పోటీలలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు పాల్గొని ఎన్నో అవార్డులు తీసుకురావడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు.ఇందులో భాగంగానే శ్రీ చైతన్య పాఠశాల హయత్ నగర్ కల్స బ్రాంచ్ విద్యార్థులు నాసా నిర్వహించిన పోటీలలో పాల్గొని ప్రథమ బహుమతి సాధించడం శ్రీ చైతన్య పాఠశాలలకు గర్వకారణం అన్నారు.లీవ్ ఇన్ ఏ స్పేస్ డిజైన్ కాంపిటీషన్ వారు నిర్వహించిన పోటీల్లో శాలి స్పేస్ అగ్రి ఫార్మింగ్ అనే అంశానికి గాను ఈ బహుమతి సాధించడం పట్ల ఆయన అభినందనలు తెలియజేశారు.స్పేస్ సెంటర్లలో మానవ నివాసయోగ్యానికి అవకాశాలను శోధించే ప్రయత్నంలో భాగంగా అమెరికాలోని నాసా వారు ప్రతి ఏటా అమెరికాలోని నాసా వారు ప్రతి ఏటా పోటీలను నిర్వహించడం జరుగుతుందని,శ్రీ చైతన్య విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడం ద్వారా గతంలో జాతీయస్థాయిలో ఎన్నో బహుమతులను గెలుపొందడం జరిగిందని గుర్తు చేశారు. శ్రీ చైతన్య విద్యార్థుల్లో దాగివున్న జ్ఞాన తృష్ణకు శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం కల్పించిన అవకాశాల మేరకు ఈ విజయాలు సాకారం అవుతున్నాయన్నారు.ఈ విజయంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదన్నారు.ఈ సందర్భంగా విజయదుందుభి మోగించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రవి, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, హయత్ నగర్ కల్స బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీమతి జె కిరణ్మయి, ఏవో శేఖర్, డీన్ ఉమాకాంత్, ఇన్చార్జి రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తా

**- బిఆర్ఎస్ మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ గని**

**- మొండివాగు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్**



**చేవెళ్ల మార్చి 01(ప్రజా జ్యోతి):**

గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు తనవంతు ప్రోత్సాహం అందిస్తానని బిఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ గని అన్నారు. శనివారం చేవెళ్ల మండలం ఉరేళ్ళ అనుబంధ గ్రామం మొండి వాగు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను మహమ్మద్ అబ్దుల్ ఘని ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. విలేజ్ క్రికెట్ టోర్నమెంట్లో పలు టీమ్ లు పాల్గొన్నాయి. టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన షేక్ హుస్సేన్ టీంకు 6000 రూపాయల నగదు ట్రోఫీని, రన్నరఫ్ టీం హైమద్ 3వేలు నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ గని మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత క్రీడా కారులు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహం అందిస్తానన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంతంలో టోర్నమెంట్ నిర్వహించిన అబ్దుల్ గనిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎండి యూసుఫ్, మైనుద్దీన్, జాంగిర్, మహబూబ్, మహమ్మద్, ఖాజా పాషా, నయీమ్, హైమద్, అన్సారి, మజ్జు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మస్కు యాదగిరి**

**- ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులొడ్డిన అమరులకు నివాళులు**



**యాచారం, మార్చి 01 (ప్రజాజ్యోతి):**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తమలోనిగూడలో శనివారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ, మండల అధికార ప్రతినిధి మస్కు యాదగిరి ఆధ్వర్యంలో ఆ నాయకులు శనివారం ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులొడ్డిన మాదిగ అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసే నివాళులు అర్పించారు. అనంతరం యాదగిరి ఇతర నాయకులు మాట్లాడారు. మూడు దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో వర్గీకరణయే ప్రధాన ధ్యేయంగా ముందుండి మాదిగ జాతి గర్వించదగ్గ పోరాటాలు ఎన్నో నిర్వహించారని వారి పోరాట స్ఫూర్తిని మాదిగ బిడ్డలంతా ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. మాదిగలంతా ఏకతాటి గా ఐక్యంగా ఉంటూనే హక్కుల కోసం మరింత ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్, నియోజకవర్గ ఎంఈఎఫ్ డివిజన్ ఉపాధ్యక్షులు తోట్ల బాలరాజ్, మాజీ ఉపసర్పంచ్ తోట్ల పోషయ్య, డప్పు కళాకారుల అధ్యక్షులు తోట్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్నం రాజేందర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దాం





- ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి
- రాజేందర్ రెడ్డి విగ్రహానికి పూలమాలను వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, అవినాష్ రెడ్డి

**చేవెళ్ల మార్చి 01(ప్రజా జ్యోతి):** దివంగత పట్నం రాజేందర్రెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దామని తెలంగాణ ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం పట్నం రాజేందర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని చేవెళ్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, షాబాద్ జడ్పిటిసి అవినాష్ రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల గుండెల్లో చెరగని ముద్ర స్వర్గీయ పట్నం రాజేందర్ రెడ్డి అని అన్నారు. రాజేందర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని వారు తెలిపారు. అనంతరం పట్నం రాజేందర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా షాబాద్ పట్నం రాజేందర్రెడ్డి మినీ స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు పట్నం మహేందర్ రెడ్డి నరేందర్ రెడ్డి బహుమతులను అందజేశారు. పట్నం రాజేందర్ రెడ్డి క్రీడాభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మంగలి యాదగిరి, పెంటయ్య గౌడ్, బ్యాగరి రాములు, పెద్దోళ్ల ప్రభాకర్, మల్లేష్, పడాల ప్రభాకర్, దండు సత్యం, బ్యాగారి నర్సింలు, మిర్త్రీ మాణిక్య రెడ్డి, అంజన్ గౌడ్, రవీందర్, నరేందర్ గౌడ్, శేరి రాజు, ఆరిఫ్ మియా, వంగ శ్రీధర్, కరుణాకర్ రెడ్డి, తోట శేఖర్, బుర్ల మహేష్, మల్ రెడ్డి, నర్సింగరావు, శ్రీనివాస్ గౌడ్, పాండు యాదవ్, వివిధ పార్టీల నాయకులు ఆయన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పట్నం మహేందర్ రెడ్డి ఆస్పత్రిలో ఉచిత ఆర్థరైటిస్ శిబిరం



**చేవెళ్ల మార్చి 01(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పట్నం మహేందర్ రెడ్డి జనరల్ ఆసుపత్రిలో ఉచిత ఆర్థరైటిస్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆస్పటల్ సూపరిడెంటెడ్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన ప్రకటనను విడుదల చేశారు. చేవెళ్ల గ్రామీణ ప్రాంత ప్రజలంతా మార్చి 6 తేదీన గురువారం ఉచితంగా కీళ్ల నొప్పుల కోసం అనుభవజ్ఞులైన వైద్యుల ఆధ్వర్యంలో క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో 50కి పైగా మోకాల మార్పిడి ఆపరేషన్లు విజయవంతంగా చేశామని తెలిపారు. కావున చేవెళ్ల మండల పరిధిలోని ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

- ఎమ్మెల్యేను సన్మానించిన భగత్ సింగ్ కాలనీ నాయకులు



**చేవెళ్ల మార్చి 01(ప్రజా జ్యోతి):** సిసి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో భగత్ సింగ్ కాలనీలో సిసిరోడ్డు నిర్మాణానికి 10 లక్షలు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేను శనివారం భగత్ సింగ్ కాలనీ వాసులు మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, బ్యాగరి శ్రీనివాస్, భగత్ సింగ్ కాలనీ యూత్ అధ్యక్షుడు సాయి, పాండు, కృష్ణ, పాండు, మల్లేష్, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. చేవెళ్ల మండల కేంద్రంలో వివిధ కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రతి కాలనీకి సిసి రోడ్డు నిర్మించి చేవెళ్లను ఆదర్శంగా తీర్చి దిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి కృష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగళి యాదగిరి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ నేషనల్ బ్యాంక్ AGRI ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది




పంజాబ్ నేషనల్ బ్యాంక్, హైదరాబాద్ 01.03.2025 న నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (NI-MSME), యూసుఫ్ గూడ, హైదరాబాద్‌లో వ్యవసాయ అభివృద్ధి, ఉపాధి కల్పన, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మద్దతు, స్వయం సహాయక బృందాలు (SHGలు) మరియు ఆర్థిక చేరికలను ప్రోత్సహించే లక్ష్యంతో అగ్రికల్చర్ ఔట్రీచ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది. అగ్రికల్చర్ ఔట్రీచ్ కార్యక్రమాన్ని బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ బిభు ప్రసాద్ మహపాత్ర, హెడ్ ఆఫీస్ జనరల్ మేనేజర్ శ్రీ మోనోజిత్ మజుందార్, నిమ్స్ డైరెక్టర్ శ్రీ శ్రీకాంత్ శర్మ మరియు హైదరాబాద్ జోన్ జోనల్ మేనేజర్ (జనరల్ మేనేజర్) శ్రీ దీపక్ కుమార్ శ్రీవాస్తవ, శ్రీ సంజయ్ మానేతో కలిసి ప్రారంభించారు. జోనల్ మేనేజర్, శ్రీ అరవింద్ కల్రా, సర్కిల్ హెడ్, హైదరాబాద్ – శ్రీ సుజీత్ కుమార్ ఝా, సర్కిల్ హెడ్ సికింద్రాబాద్. 95 మందికి పైగా స్వయం సహాయక బృందాల (SHG) లబ్ధిదారులకు 42.15 కోట్ల విలువైన ప్రిన్సిపల్ మంజూరు లేఖలు అందించబడ్డాయి మరియు ఈ ఔట్‌రీచ్ కార్యక్రమంలో 167 కోట్ల అగ్రి లీడ్‌లు అందాయి. కార్య క్రమానికి విశిష్ట అతిథి శ్రీమతి. దివ్య దేవరాజన్, IAS, CEO, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ, తెలంగాణ స్టేట్, వ్యవసాయ వ్యవస్థాపకతకు అంకితమైన ఈ కార్యక్రమానికి PNB ని అభినంది ంచారు. ఈ సందర్భంగా హాజరైన స్వయం సహాయక సంఘాల మహిళలను కూడా ఆమె ప్రోత్సహించారు. బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, శ్రీ బిభు ప్రసాద్ మహాపాత్ర తన అధ్యక్ష ప్రసంగంలో, ఈ ఔట్ రీచ్ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశ్యం వ్యవసాయ వ్యవస్థతో అనుబంధిం చబడిన రైతులు మరియు పారిశ్రామికవేత్తలను ఆర్థిక సహాయం ద్వారా బలోపేతం చేయడం అని అన్నారు. ఈ ఔట్ రీచ్ ప్రోగ్రామ్ యొక్క నినాదం– 'వ్యవసాయాన్ని పెంపొందించడం: పురోగతి మరియు అభివృద్ధి కి మార్గం సుగమం.' హెడ్ ఆఫీస్ జనరల్ మేనేజర్, శ్రీ మోనోజిత్ మజుందార్ మాట్లాడుతూ, ఈ ఔట్ రీచ్ ప్రోగ్రాం యొక్క ప్రధాన లక్ష్యం బ్యాంకింగ్ సేవ యొక్క ప్రధానమైన కస్టమర్‌లను చేరుకోవడం మరియు రైతులకు మరియు వ్యవసాయ పారిశ్రామికవేత్తల కోసం అందుబాటులో ఉన్న మా వివిధ పథకాల గురించి సమాచారాన్ని అందించడం. హైదరాబాద్ జోనల్ హెడ్ శ్రీ దీపక్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ మన ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. భారతదేశంలోని అత్యధిక జనాభాకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలు ప్రధాన జీవనాధారం. PNB యొక్క హైదరాబాద్ జోన్ మా సేవ ద్వారా వ్యవసాయ రంగాన్ని సుసంపన్నం చేయడం ద్వారా మొత్తం గ్రామీణ అభివృద్ధికి దోహదపడటానికి అంకితం చేయబడింది. క్రెడిట్ సపోర్ట్ ద్వారా వ్యవసాయం మరియు వ్యవసాయ–అంట్రప్రెన్యూర్‌షిప్‌కు మద్దతు ఇవ్వడానికి మరియు ప్రోత్సహించడానికి ఈ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్ ప్రోత్సహిస్తుందని నేను విశ్వసిస్తున్నాను. PNB నిర్వహించే ఔట్‌రీచ్ కార్యక్రమం వ్యవసాయ వృద్ధికి మరింత ఊపునిస్తుంది. ఈ ఔట్రీచ్ కార్యక్రమంలో ఎగ్జిబిటర్ల కోసం వివిధ వ్యవసాయ ఉత్పత్తుల యొక్క 30 కంటే ఎక్కువ స్టాల్స్ ప్రదర్శించబడ్డాయి మరియు PNB అగ్రికల్చర్ స్కీమ్ తెలుసుకోవడం' అనే సెషన్ కూడా నిర్వహించబడింది.

# ఎస్సీ వర్గీకరణ సాధన కై ప్రాణాలు సైతం పణంగా పెట్టిన మాదిగ అమరులకు ఘనమైన నివాళులు

**- ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు**

**కుత్బుల్లాపూర్ మార్చ్ 1(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చింతల్ మున్సిపల్ సర్కిల్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ అధ్యక్షతన మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ అమంవీరుల ప్రాణ త్యాగాలు వృధా కాలేవని వర్గీకరణ సాధించుకున్నామని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఏ బి సి డి గా వర్గీకరణ అమలు చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం మండలాల వారిగా జిల్లాల వారీగా సన్నద్ధం అవుతున్నామని తెలియజేశారు జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఎంతటి త్యాగానికైనా వెనుకాడమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల చైర్మన్ బూదాల విజయభాస్కర్ మాదిగ, అబ్రహం మాదిగ, యువసేన ఇసురం రమేష్, మట్ట నర్సింలు మాల,



మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎన్ సలోని, ఆటో బలరాం మాదిగ,కె కురుమయ్య, భూమయ్య, సాగర్ మాదిగ,విజయ్ కుమార్ మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు లాలయ్య మాదిగ, సీనియర్ జర్నలిస్ట్ సురేందర్ మాదిగ,డప్పు రామస్వామి మాదిగ, తొండ వెంకట్ మాదిగ, గణేష్ మాదిగ, ఎర్రోల్ల కృష్ణ మాదిగ, నరేష్ మాదిగ, ముత్యపాక శ్రీశైలం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ శిబిరాలు

**- ఆర్టిఫిషియల్ లింబ్ మ్యాను ఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో దివ్యాంగులకు ఉపకరణాలు**

**చేవెళ్ల మార్చి 01(ప్రజా జ్యోతి):**

వయోవృద్ధుల్లో, దివ్యాంగులకు ఉపకరణాలు అందజేయనున్నట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో చేవెళ్ల నియోజక వర్గంలోని చేవెళ్ల షాబాద్ మొయినాబాద్ శంకర్పల్లి 4 మండలాలలో వయోవృద్ధులకు చేతి కర్రలు, వాకర్స్, వినికిడి యంత్రాలు, దివ్యాంగుల కు చార్జింగ్ బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్, కాలిపర్స్, కృత్రిమ కాళ్లు పంపిణీ చెయ్యనున్నట్లు సిడిపిఓ హెక్సిప తెలిపారు. సిడిపిఓ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల మంగళవారం 4న ఉదయం 9గంటలకు అట్లాస్ మినీ ఫంక్షన్ హాల్ వికారాబాద్ రోడ్డు చేవెళ్లలో పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రాజెక్టులోగల చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, శంకర్పల్లి, నాలుగు మండలాలలోని వయోవృద్ధులు దివ్యాంగులు ప్రత్యేక శిబిరానికి హాజరుకావాలని కోరారు. అర్హులైన వారిని గుర్తించి వారికి అవసరమైన ఉపకరణాలను అందించనున్నామన్నారు. ప్రతి లబ్ధిదారులు ఈ పత్రాలు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. i)వికలాంగ ధ్రువీకరణ పత్రం (కనీసం 40 శాంతం వికలాంగత తప్పనిసరి, అన్ని సహాయ పరికరాలు అనివార్యం. ii) ఆదాయ ధ్రువీకరణ పత్రం లబ్ధిదారు లేదా వారి సంరక్షకుల మొత్తం సంవత్సరానికి ఆదాయం రూపాయలు 2,లక్షల 70 వేలు లేదా అంతకంటే తక్కువ ఉన్న పత్రం. ప్రభుత్వ అధికారి లేదా సర్పంచ్, మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ, లేదా బిపిఎల్ రేషన్ కార్డు లేదా వికలాంగ పింఛన్ ధ్రువీకరణ పత్రం ద్వారా జారీ చేయబడినది. iii) లబ్ధిదారుని యొక్క ఆధార్ కార్డు. iv) యుడిఐడి (యూనిక్ డిసబిలిటీ ఐడెంటి) కార్డు. తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.

# అసైన్డ్ భూముల రైతుల సమస్యలు పరిష్కరించాలి

**- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి**

**- రైతుల సమస్యలపై రైతు సంఘం ఆధ్వర్యంలో సమావేశం**

**- ఫార్మాసిటీ భూ కుంభకోణాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**- రైతులను ఐక్యం చేసి పోరాటాలకు సన్నద్ధమవుతాం**

**యాచారం, మార్చి 01 (ప్రజాజ్యోతి):**

అసైన్డ్ భూములున్న రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి రైతు భరోసా వర్తింప చేయడంతో పాటు, ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలను జారీ చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించాలని శనివారం మండల కేంద్రంలో మండల రైతు సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. ధరణి పేరునా రైతుల సమస్యలు ఎన్నో పెండింగ్ లో ఉన్నాయని సమస్యలను పరిష్కరించాలని అనేక సమావేశాల్లోను, సందర్భాల్లోనూ అధికారులను కోరామని అయినా పరిష్కారానికి నోచుకోలేదని ఇకనైనా వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఫార్మాసిటీ పేరుతో ఎవరెవరు అవినీతికి పాల్పడ్డారో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారిని బయట పెట్టడంతో పాటు కుంభకోణాలకు పాల్పడేలా సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంతో రైతులు మరింత ఇబ్బంది పడే పరిస్థితి నెలకొందన్నారు. అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని అన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే త్వరలోనే రైతులందరినీ ఐక్యం చేసి పోరాటాలకు సన్నద్ధమవుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి తావు నాయక్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మండల బాషయ్య, ఏం ఐలయ్య, మండల కమిటీ సభ్యులు బుగ్గ రాములు, మండల సత్తయ్య, దేవరకొండ సత్తయ్య, ఎస్సార్ ఆంజనేయులు, అమీర్పేట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం

**-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ మార్చ్ 1(ప్రజా జ్యోతి)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ప్రగతి నగర్ పరిధిలోని శిల్ప పారడైస్ కల్చర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పలు కాలనీ అభివృద్ధి కొరకు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కలిసి సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన హన్మంతన్న వాటి పరిష్కారం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు .

## శభాష్ "ఇషాన్ భూమేష్" పిట్ట కొంచెం మేధస్సు అమోఘం



**కుత్బుల్లాపూర్ మార్చ్ 1(ప్రజా జ్యోతి)**

128 - చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ కు చెందిన భూమేష్, శ్రావ్యల కుమారుడు ఇషాన్ భూమేష్ సంవత్సరం వయసులోనే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొంది ఔరా అనిపించగా,కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా 26 ప్రపంచ దేశాల జాతీయ పతాకాలు, 26 రకాల పక్షులు, 18 రకాల పండ్లు, 22 రకాల కూరగాయలు, 11 రంగులు, 27 రకాల జంతువులు, 21 రకాల వాహనాల గుర్తింపుతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ప్రతిభ కనబరిచిన చిన్నారి "ఇషాన్ భూమేష్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అభినందించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ కలలను పిల్లలపై రుద్దకుండా, పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించినట్లయితే వారు విశేష ప్రతిభ కనబరచడంతో పాటు ఎన్నో అద్భుతాలను సృష్టిస్తారన్నారు.

## కుందన సంగీత నిలయ విద్యార్థినీ విద్యార్థులందరూ సంగీత కచేరీ కదురమ్యంగా స్వామివారి ముందు గానం చేశారు



**మొయినాబాద్ మార్చ్ 01( ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ దేవాలయంలో శుక్రవారం సాయంత్రం 3 గంటలనుంచి 7గంటలవరకు చిలుకూరు దేవాలయ సన్నిధిలో ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి సమక్షంలో కుందన సంగీత నిలయ విద్యార్థినీ విద్యార్థులందరూ సంగీత కచేరీని కదురమ్యంగా స్వామివారి ముందు గానం చేశారు ఈ సందర్భంగా కుందన సంగీత నిలయ వ్యవస్థాపకులు సతీష్ సాలూరి మాట్లాడుతూ అనేక సందర్భాలలో ఎన్నో సంగీత కచేరీలు నిర్వహించిన అనుభవం ఉన్నా, ఈ దివ్య పుణ్య దైవ సన్నిధానాన వారి శిష్య బృందంతో గానాన్ని మహాభాగ్యంగా అభివర్ణించారు. అదేవిధంగా ఈ సంగీత కార్యక్రమాన్ని ఎక్కడెక్కడి నుంచి వచ్చిన భక్తులందరూ సంగీత గానం విని ఎంతగానో సంతోషంగా ఉందని పరవశులైనారు. ఈ సంగీత కచేరీలు ఆలయ ప్రధానార్చకులు శ్ రంగరాజన్ గారితో పాటు, స్వామి వారి ప్రియ శిష్యుడు పవన్ కుమార్ , పండితులు తదితరులు పాల్గొన్నారు.

## దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది

**- చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**

**- చేవెళ్ల వెంకన్న సన్నిధిలో అన్నదానం ఏర్పాటు చేసిన రమేష్ గౌడ్**



**చేవెళ్ల మార్చి 01(ప్రజా జ్యోతి ):**

దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్లలో మహా శివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కోసం కేసారం మాజీ సర్పంచ్ కాసుల రమేష్ గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, బండారి ఆగి రెడ్డి, మధుసూదన్ గుప్తా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి వ్యక్తి దైవ చింతనను అలవర్చుకోవాలన్నారు. అన్ని దానాలకన్నా అన్నదానం చేయడం గొప్ప విషయమన్నారు. అన్నదానం చేయడం వల్ల ఎంతో పుణ్యం చేకూరుతుందన్నారు. మానవసేవే మాధవ సేవగా భావించి జాతరకు వచ్చిన భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కాసుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ... శివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు అన్నదానం చేయడం సంతృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాకను జయప్రదం చేయాలి

**- సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ**

**- ఫార్మాసిటీ బాధిత రైతుల సమస్యలకు తెలుసుకునేందుకే పర్యటన**



**యాచారం, మార్చి 01 (ప్రజాజ్యోతి):**

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాకను ఫార్మా రైతులు, పార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి ఆలంపల్లి నరసింహ కోరారు. జాన్ వెస్లీ ఫార్మసిటీ బాధిత రైతుల సమస్యలను తెలుసుకునేందుకు ఈ నెల 4న మేడిపల్లి నక్కర్తలో పర్యటించనున్నారని శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన యాచారంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నెలకొన్న సమస్యలను పరిష్కరించకుండా రైతుల పట్ల నిర్లక్ష్యాన్ని వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇక్కడి ప్రాంత రైతుల సమస్యల్నిపరిష్కరిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని గతంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. గత ప్రభుత్వంలో రైతుల కు న్యాయం చేయాలని రైతుల పక్షాన నిలబడి రైతుల తరఫున సిపిఎం నాయకులు జైల్లకి వెళ్లారని పేర్కొన్నారు. మేడి పల్లి, నానక్ నగర్, తాడిపర్తి, కుర్మిద్ద ఫార్మా బాధిత రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయాలని పేర్కొన్నారు. అన్ని గ్రామాల సిపిఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# పర్మిషన్ లేకుండా తరగతుల నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్

**- విద్యార్థులను శ్రీ చైతన్యలో చేర్పించి తల్లిదండ్రులు మోసపోవద్దు**

**- ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్**



**చేవెళ్ల మార్చి 01(ప్రజా జ్యోతి):**

పర్మిషన్ లేకుండా తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్య ప్రకాష్ అన్నారు. శనివారం ఏబీవీపీ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య పాఠశాలను తనిఖీ చేశారు. గతంలో చేవెళ్ల ఎంఈఓ పాఠశాలలో 9 10 తరగతులకు సంబంధించిన పర్మిషన్ లేదని ఫీజు చేశారని తెలిపారు. అయినప్పటికీ అధికారులకు తెలియకుండా మళ్ళీ తరగతులు నిర్వహిస్తున్నారని తరగతులు ఎలా నిర్వహిస్తారని యాజమాన్యం పై మండిపడ్డారు. ఈ సందర్భంగా శంషాబాద్ విభక్ కన్వీనర్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ. పదో తరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఆందోళన చేయవద్దని దీనికి కారణమైన పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీ చైతన్య పాఠశాలకు పర్మిషన్ లేదని ఎవరు కూడా కార్పొరేట్ విద్య వ్యవస్థ పల్లెలో పడిపోయి మోసపోవద్దని గుడ్డిగా నమ్మి తల్లిదండ్రుల తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించొద్దని సూచించారు. ఈ పాఠశాలలో10, 9,తరగతిలో సంబంధించిన విద్యార్థులను చేర్పించోద్దని అలా చేస్తే తల్లిదండ్రుల మోసపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ చందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్ ప్రదీప్ ప్రేమ్ ఆకాష్ వెంకటేష్ ప్రకాష్ రాజేష్ నితిన్ నరేష్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ బ్లూమ్ సంబరాలు





**-పూర్వపు సాంప్రదాయాలే ఆదర్శనీయం**

**-తల్లిదండ్రులకు పాదపూజ చేసిన విద్యార్థులు**

**-క్రమశిక్షణతో పాటు గౌరవ మర్యాదలు నేర్పేదే శ్రీ చైతన్య**

**-శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్య**

**తాండూర్ మార్చ్ 1 ప్రజా జ్యోతి:**

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని పాత కుంటలో కొనసాగుతున్న శ్రీ చైతన్య పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మదర్ నేతృత్వంలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఫ్యామిలీ బ్లూమ్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యార్థుల తల్లిదండ్రులు, శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనంగా నిలవాలన్నదే శ్రీ చైతన్య పాఠశాలల లక్ష్యమని శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన ఫ్యామిలీ బ్లూమ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల రక్తసంబంధికులైన తల్లిదండ్రులు, తాత, అవ్వ, ఇతర పెద్దలను గౌరవించే సాంప్రదాయాలను విద్యార్థులు అలవర్చుకునే విధంగా ఆయా కుటుంబాలకు చెందిన విద్యార్థులచే పాదపూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. అదేవిదంగా చిన్న చిన్న బహుమతులను అందజేసి పెద్దలపై వారికున్న ప్రేమానురాగాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న హైదరాబాద్ వన్ జోన్ ఏజీఎం వెంకట్, జోనల్ కో ఆర్డినేటర్ వీరస్వామిలు మాట్లాడుతూ పాఠశాలలో విద్యతోపాటుగా విద్యార్థులకు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం పేరిట ప్రతి నెల స్వీయ క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు, సామాజిక స్పృహ అందరి బాధ్యత సాంకేతికత పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నారు. అదేవిదంగా కుటుంబ వ్యవస్థ క్షీణిస్తున్న నేటి పరిస్థితులలో రక్తసంబంధీకులపై గౌరవ మర్యాదలు పెంపొందించే విధంగా శ్రీ చైతన్య పాఠశాల వేదికగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ సురేష్, జోనల్ కోఆర్డినేటర్లు తులసి, ఆఫ్రిన్, భాగ్యశ్రీ,పాఠశాల డీన్ విజయ్, సి బ్యాచ్ ఇంచార్జ్ ఇర్ఫాన, ప్రైమరీ ఇంచార్జ్ పూజ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ అనిత, ఏవో మురళీ మనోహర్ రెడ్డి, విజయ్ కుమార్,విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మ రక్షణకై శిక్షణ కార్యక్రమం.

**- మహిళలు స్వీయ ఆత్మరక్షణ కై పలు విద్యలు నేర్చుకోవాలి**

**- కుల్కచర్ల ఎస్సై అన్వేష్ రెడ్డి**



**కుల్కచర్ల, మార్చ్ 1, ప్రజా జ్యోతి.**

విద్యార్థులు విద్యార్థినిలు మహిళలు ఆపద సమయంలో స్వీయ రక్షణకు తమ వంతుగా ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవాలని కుల్కచర్ల ఎస్సై అన్వేష్ రెడ్డి అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని రాంపూర్ ఆశ్రమ పాఠశాలలో రాణీ లక్ష్మీబాయి ఆత్మలక్షణ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై యూనివర్సిటీ మాట్లాడుతూ మగవారికి దీటుగా మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాగిస్తున్నారని ఆ దిశగా విద్యార్థి దశనుండే ఆపద కాలంలో ఎదిరించే శక్తిని సాధించాలని దానిని ఇప్పటినుండే సాధన ద్వారా అలవర్చుకోవాలని ఆయన సూచించారు. అనంతరం శిక్షణ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సబిత, వ్యాయామ ఉపాధ్యాయురాలు అనూష, పాఠశాల సిబ్బంది మహేష్, కరాటే మాస్టర్ కరీముద్దీన్ మరియు సాయిలు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ ఫ్లూ నిర్ధారణ కాలేదు వెటర్నరీ డాక్టర్ ఫర్వీన్ ఫాతిమా



**కొడిపల్లి ప్రజా జ్యోతి మార్చ్ 1**

కొడిపల్లి మండలంలో ఇప్పటివరకు బ్లడ్ ఫ్లూ నిర్ధారణ కాలేదని వెటర్నరీ డాక్టర్ ఫర్వీన్ ఫాతిమా తెలిపారు శనివారం మండల కేంద్రమైన కొడిపల్లి లోని వెటర్నరీ ఆసుపత్రిలో విలేకరులతో ఆమె మాట్లాడారు. మండల పరిధిలోని కంచన్ పల్లి గ్రామంలో గత వారం రోజులుగా కోళ్ల ఫారాలను కోళ్లు చనిపోతున్నాయని తమ దృష్టికి రాలేదని శనివారం సమాచారం అందడంతో వెళ్లి పరిశీలించడం జరిగిందని సమాచారం అందులోపే కోళ్ల ఫారం మొత్తం ఖాళీ అయిందని కేవలం ఒక కోడి మాత్రమే ఉండడంతో దాంతోపాటు మరొక నాటుకోడిని సంగారెడ్డికి శాంపిల్ ల్యాబ్ పంపించినట్లు తెలిపారు ఇప్పటికీ బర్డ్స్ అనేది నిర్ధారణ కాలేదని శాంపిల్స్ రిజల్ట్ వచ్చాకే ఏ విషయం తెలుస్తుందని ఆమె అన్నారు . ప్రైవేటు కోళ్ల ఫారాలకు తమకు సంబంధం ఉండదని కోళ్ల నిర్వహణ బాధ్యత సంబంధిత కంపెనీ చూసుకుంటుందని డాక్టర్ పర్వీన్ అన్నారు చనిపోయిన కోళ్లను కచ్చితంగా గుంత తీసి ఉప్పు వేసి పూడ్చాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య సహాయకురాలు నాగరాణి తదితరులు ఉన్నారు.

# అప్పాజీపల్లి పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 1:**

విద్యార్థులందరూ భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉపాధ్యాయ బృందం సూచించారు. మండల పరిధిలో అప్పాజీపల్లి గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో శనివారం నాడు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు . ఈ కార్యక్రమంలో డీఈవోగా బి విజయ్ ,ఎంఈఓగా టి అర్చన, హెచ్ఎంగా సిహెచ్ శివ,ఉపాధ్యాయులుగా పల్లవి,లహరి, స్వాతి ,రిషి, హర్షవర్ధన్, వరప్రసాద్, మరియు ఏడవ తరగతి విద్యార్థులు ఉపాధ్య యులుగా మారి పాఠాలు బోధించారు. పాఠశాలలో స్వపరి పాలనా దినోత్సవం ఘనంగా జరుపుకోవడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. వీరందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహు మతులను ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కే. నారాయణ వి .శ్వేతారాణి, భాగ్యమ్మ, మాధవి భవాని, సంపత్ రాజు మరియు చైతన్య మేడంలు పాల్గొన్నారు.

# ఏడు పాయలలో నీట మునిగి ఇద్దరు యువకులు మృతి



**కొల్చారం (ప్రజాజ్యోతి ):**

ఏడుపాయల మంజీరా నదిలో నీటమునిగి ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటన శనివారం మధ్యాహ్నం జరిగింది. కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ ఇందిరా నగర్ కాలనీకి చెందిన కృష్ణ (20), శ్యామ (21) లు మూడు రోజుల క్రితం ఏడుపాయల జాతరకు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు.తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఏడుపాయల ఆలయ సమీపంలోని చిన్న ఘనపూర్ మంజీరా నది రెండవ పాయ బ్రిడ్జి వద్ద స్నానానికి వెళ్లారు. మంజీరా నది రెండవ పాయలో నీటి మడుగులో మునిగిపోవడంతో కృష్ణ, శ్యామలు ఇద్దరు నీట మునిగారు. వెంటనే మృతుల బంధువులు మత్స్య శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో గజ ఈత గాళ్ళ సహాయంతో నదిలో గాలించారు. నదిలో కృష్ణ, శ్యామల మృతదేహాలు వెలికి తీశారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సీ వర్గీకరణ పోరులో అమరుల త్యాగాలు మరువలేనివి

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్ మాదిగ**

**- వర్గీకరణ ఉద్యమంలో అమరులను స్మరిస్తూ నివాళులు**

**- మాదిగ అమరవీరులకు మరణం లేదు**



**యాచారం, మార్చి 01(ప్రజాజ్యోతి):**

మాదిగ జాతి భవిష్యత్తుకై ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరుల త్యాగాలు మరువలేనివని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్ కొనియాడారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద వారి చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహేష్ ఇతరులకు మాట్లాడారు. మాదిగ వీరులకు మరణం లేదని జగతి ఉన్నంత కాలం సజీవంగా జీవించి ఉంటారని అన్నారు. అమరుల ఆశయ సాధన కోసం మంద కృష్ణ మాదిగ సారథ్యంలో జరిగే ప్రతి పోరుకు మాదిగలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. లక్ష డప్పుల వేల గొంతుల మాదిగల మహా ప్రదర్శనకు మాదిగల సిద్ధమై ఉండాలని అప్పుడే మాదిగల విజయం అమరులకు అంకితం అవుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతుల్ల సాయిలు, జోగు అంజయ్య, మస్కు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని మేధాశక్తి వెలికి తీసేదే సైన్స్ ఫెయిర్

**-విద్యార్థుల చేసిన పలు ప్రయోగాలు అద్భుతం**

**-ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**




**తాండూర్ మార్చ్ 1 ప్రజా జ్యోతి:**

తాండూరు పట్టణంలో కొనసాగుతున్న విశ్వవేద పాఠశాలలో శనివారం రోజు సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి స్వాగతం పలికిన శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాకుడు డాక్టర్ సంపత్ కుమార్ మెమొంటోను బహుకరించి ఘనంగా సన్మానించారు. సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రూపొందించిన పలు ప్రయోగాలను తరగతుల వారిగా పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడంతో పాటు విద్యార్థుల్లోని విద్య మనోవిజ్ఞానాన్ని కూడా పాఠశాలలో గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక కల ఉంటుందని ఆ కలను నిజం చేసే బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందన్నారు. విద్యార్థుల్లోని మేధాశక్తిని గుర్తించేది సైన్స్ ఫెయిర్ కార్యక్రమం వేదికగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ,ప్రిన్సిపాల్ వెంకటేష్, యాజమాన్యం గణేష్, సుజాత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు,అన్నదానం



కొడిపల్లి ప్రజా జ్యోతి మార్చ్ 1

మండల పరిధిలోని వెల్మకన్న, కంచన్ పల్లి గ్రామంలోని శ్రీ బాల వీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురోహితులు దేశాయి పేట మెట్టురాముల శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం ,చందన అలంకరణ ,హారతి ,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదన అందజేశారు. గ్రామంతో పాటు పరిసర గ్రామాల భజన భక్తులు ఆలయంలో భజనలు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని అన్నదానం చేస్తే సకలం శుభం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే విద్యార్థులు

**- అంసాన్ పల్లిలో స్వయం పరిపాలనా దినోత్సవం**




కొల్చారం(ప్రజాజ్యోతి )మార్చి 01 :

విద్యార్థిని విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా రాణించాలనే ఉద్దేశ్యంతో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఏర్పాటు చేశామని మండల విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులే విద్యార్థులుగా మారారు. మండల పరిధిలోని అంసాన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రావు, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థుల ద్వారా ఎదుర్కునే సమస్యలను స్వయంగా విద్యార్థులు తెలుసుకుంటారని, బోధన అనుభవం అనేది విద్యార్థులకు ప్రాథమిక తరగతులలోనే కలగాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల అంకితభావం ఏర్పడాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా కార్తీక్, మండల విద్యాధికారిగా నివాస్, పోషకుల ప్రతినిధిగా క్రాంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా వైష్ణవి, ఉపాధ్యాయులుగా స్రవంతి, నందిని,కల్పన విక్రం, నవదీప్, దుర్గేష్, జగన్, శ్రీకాంత్, ఆనంద్, సికిందర్, విష్ణు, రామ్ చరణ్ తేజ్, పాఠశాల సహ ఉపాధ్యాయులు యాదగిరి మనోహర్రావు వైద్య శ్రీనివాస్ వసంతరాణి వినోద నర్సింలు షాకీర్ అలీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లవాగు ప్రాజెక్టులోని నీటిని రైతులకు అందేలా చూడాలి: గుర్రపు మచ్చేందర్

సిర్గాపూర్ మార్చి 01(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు (సుల్తానాబాద్) లో శనివారం జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ నల్లవాగు ప్రాజెక్టు ఆనకట్ట పై ప్రత్యేకంగా ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుర్రపు మచ్చేందర్ మాట్లాడుతూ ప్రాజెక్టులో నీటి లభ్యత ఉన్నప్పటికీ, రైతులు నీటి కొరతతో తమ పంటలను ఎండబెట్టాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. నాలుగు గ్రామలకు నీరు అందేలా చూడాలన్నారు. నల్లవాగు కాలువ నుండి నాలుగు గ్రామల పంటకు నీటి కొరత ఉందని కృష్ణపూర్, మార్డి, ఇంద్రనాగర్, కల్హేర్ జొన్న పంట కొరకు నీటిని విడుధల చెయ్యాలన్నారు. నీటి విడుదల కొరకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి, ఎంపీ సురేష కుమార్ షట్కర్ ని రైతులకు ఆదుకోవాలన్నారు. రైతే దేశానికి వెన్ను ముక్క లాంటి వారన్నారు. నల్లవాగు ప్రాజెక్టుకి 4000 ఎకరాల పంట ఉండగా దానికి 2500 ఎకరాలు జొన్న పంట ఉందన్నారు. ఒకొక్క రైతు ఒక ఎకరానికి సుమారు 20-25 క్వింటల్ పంటను పండిస్తారన్నారు. రైతులకు తక్షణ సాయం అందించాలని, ప్రాజెక్టు నీటిని సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని, రైతులకు తక్షణ సహాయం అందించాలని అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నీరు అందక రైతుల పంట



నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. రైతుల పంటకు నీరు అందేలా అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే సహకరించాలని కోరారు. ఈ ప్రెస్ మీట్ ఎలాంటి రాజకీయం కాదని రైతుల కొరకు మాత్రమేనని గుర్రపు మచ్చేందర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అమ్రేనాయక్, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, నాగిరెడ్డి, అనుమల తుకారాం, గుఱ్ఱపు నర్సింలు, పరశురాం రెడ్డి, అశోక్, నగేష్, సురేష్, విజయ్ రాజు, కిషన్ సింగ్, శ్రీనివాస్, అభి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## జైన మందిరంలోకి నో ఎంట్రీ అధికారులకు పిర్యాదు చేసిన దళితులు గ్రామస్తులు

**- తూ తూ మంత్రంగా పౌరహక్కుల దినం**

కొల్చారం (ప్రజాజ్యోతి )

స్థానిక ప్రజలకు ముందస్తు సమాచారం లేకుండా నే అధికారులు పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని ఆలా వచ్చి ఇలా వెళ్లిపోవడమెంటని స్థానిక దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నాడు మండల కేంద్రం కొల్చారం గ్రామ పంచాయతీ ఆవరణలో పౌరహక్కుల దినోత్సవం పై సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై మహమ్మద్ గౌస్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్లు హాజరు కాగా స్థానిక జైన్ పార్శ్వనాథ మందిరం లోకి గ్రామ ప్రజలను రానివ్వడం లేదని ఎస్సైని ప్రజలు ప్రశ్నించగా సమాధానం దాటా వేశారు. మండల కేంద్రమైన కొల్చారంలో గ్రామ ప్రజలకు ఎస్సీ కాలనీలో నిర్వహించాల్సిన పౌర హక్కుల సమావేశంకు . స్థానిక తహసిల్దార్ హాజరు రావాల్సి ఉండగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాత్రమే రావడం ఎస్సై సైతం వెళ్లాలంటూ తొందరపడడం ఆలా జరిగిపోయింది . గ్రామ ప్రజలు,ఎస్సీ కాలనీకి చెందిన ప్రజలు చాలామంది వచ్చి గ్రామస్తులను తమను స్థానిక జైన మందిరంలోకి రానివ్వడం లేదని ఎస్సై దృష్టికి మరోసారి తేగా అయన మాత్రం అలాం టిది ఏం జరగడంలేదని బదులిస్తూ ఎందుకు ఆరోపణ చేస్తున్నారని ప్రజలపై విరుచుకుపడ్డారు. స్థానిక కారోబార్ ప్రభాకర్ సైతం. ఈ విషయం వాస్తవమని చెప్పిన తర్వాత ఆలా అయితే వారితో మాట్లాడదామని చెప్పి అక్కడి నుంచి ఎస్సై ఏడుపాయల జాతర బందోబస్తుందని ఎస్సై వెళ్లిపోయారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్




మాట్లాడుతూ జైన మందిర్ ఆలయ నిర్వాహకులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. దళితుల నాయకుడు కొత్త శేఖర్ మాట్లాడుతూ పౌర హక్కుల దినం ఒకరోజు ముందు ప్రజలకు సమాచారం తెలపాలని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో మాత్రమే నిర్వహించాల్సిన పౌర హక్కుల దినం అరగంట ముందు సమాచారం ఇచ్చి స్థానికంగా ఉండే ప్రజలతో మాత్రమే సమావేశమై . తూతూ మంత్రంగా పౌర హక్కుల దినం నిర్వహించడం సమంజసం కాదని అన్నారు.ఈ విషయంపై ఆర్డిఓ, డి ఎస్పీ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం పేదల బడ్జెట్ కాదు కార్పొరేట్ల అనుకూల బడ్జెట్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చ్01:

కేంద్ర బడ్జెట్ ను సవరించాలని కోరుతూ దామరగిద్ద మండల కేంద్రంలో సీఐటీయూ,రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు జోషి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల బడ్జెట్ లో వివక్షత చూపిందని అన్నారు. రాష్ట్రం నుంచి బీజేపీ కి ఎనిమిది మంది ఎంపీ లను ఇద్దరు మంత్రులను తెలంగాణ ప్రజలు ఓట్లేసి కేంద్రంకి పంపిస్తే రాష్ట్రానికి బడ్జెట్ లో అన్యాయం జరిగితే ఒక్క మాట కూడా మాట్లాడక పోవడం సిగ్గు చెటని అన్నారు. బడ్జెట్ లో ఉపాధి హామీ పతకానికి సరిపడ నిధులు పెంచలేదని అన్నారు. దేశ జనాభాలో డెబ్బై శాతం ప్రజలు వ్యసాయం మీద ఆధార పడి జీవిస్తున్న ఎరువులకు విత్తనాలకు పంటల మద్దతు ధరలకు సరి పడ ప్రాధాన్యత ఇవ్వలేదని మండిపడ్డారు. ఇది పేదలను కొట్టి కార్పొరేట్ లకు దోచి పెట్టేవిదంగా ఉందని అన్నారు. వికారాబాద్ కృష్ణ రైల్వేకు నిధులు కేటాయించలేదని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కు జాతీయ హోదా ఊసేలేదని అన్నారు.వెనుకబడిన నారాయణ పేట జిల్లాకు కేద్రియ విద్యాలయం,




నవోదయ విద్యాలయం, సైనిక్ పాఠశాల ఏర్పాటు నారాయణ పేట కొడంగల్ ఎత్తి పోతల పథకానికి నిధుల కేటాయింపు లాంటి మాటే లేదని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, నాయకులు శివకుమార్, నర్సింహా, హన్మంతు, సదానందం, అరుణ్, మోహన్, రాములు, కనకప్ప, భీంశేన్ అంగన్వాడీ, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, వి ఓ ఏ లు పాల్గొన్నారు.

# మంటల్లో హరితహారం చెట్లు దగ్ధం నిప్పు పెడుతున్న రైతులు

**-పట్టించుకోని అధికారులు చెత్తకు బదులుగా చెట్లకు నిప్పు**

**నాగర్ కర్నూల్, మార్చ్ 01 ప్రజా జ్యోతి**



రైతులు చెత్తకు బదులుగా ఏకంగా హరితహారం చెట్లకు,మొక్కలకు నిప్పు పెడుతున్న సంఘటన జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. గత రెండు సంవత్సరాల క్రితం హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రాధాన రహదారుల వెంట నాటిన మొక్కలు కాస్త పెద్దవి అవుతుండగా చెట్లనుండి రాలిపోయిన ఆకులు,పిచ్చి మొక్కలు, చెత్తను రైతులు నిప్పు పెడుతున్నారు.దీంతో ఏపుగా ఎదిగిన హరితహారం లో నాటిన చెట్లు మంటల్లో కాలి పోతున్నాయి.ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం వర్షాలు సంవృద్ధిగా కురిసేందుకు, పర్యావరణాన్ని కాపాడేందుకు చెట్లను పెంచేందుకు కోట్ల రూపాయల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఖర్చు చేస్తుంటే అధికారులకు మాత్రం ప్రభత్వ ఆదేశాలను ఖాతరు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలో లోని నాగనూల్ శివారులో గత వారం రోజులుగా హరితహారం చెట్లు కాలిపోతున్నా మున్సిపల్ కమిషనర్, అధికారులు, సిబ్బంది పట్టించు కోవడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారుల స్పందించి హరితహారం మొక్కలకు నిప్పులు పెడుతున్న వారిపై కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# అద్దె ఇంటి యజమాని కుటుంబాన్ని కలవనున్న సీఎం. రేవంత్ రెడ్డి

**- వనపర్తి బాల్య మిత్రులతో భోజనం**

**- నేడు వనపర్తికి సీఎం రేవంత్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 1(ప్రజా జ్యోతి ):**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం వనపర్తికి రానున్న తరుణంలో తాను విద్యాభ్యాసం చేసిన వనపర్తి జ్ఞాపకాలను నెమరు వేసుకోనున్నారు.మొదట పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలోని మైదానంలో ఎలిప్యాడ్ దిగిన అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.అక్కడి నుండి తాను విద్యాభ్యాసం చేసే సందర్భంలో అద్దెకు ఉన్న ఇంటి యజమానురాలు పార్వతమ్మ కుటుంబాన్ని కలిసి ముచ్చటించనున్నారు. అక్కడ తన జ్ఞాపకాలను ఆ కుటుంబంతో పంచుకున్న అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి తనతోపాటు విద్యాభ్యాసం చేసిన మిత్రులు ఇతర స్నేహితులు వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వారితో పాటు ముఖ్యమంత్రి భోజనం చేయనున్నారు.అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో పాల్గొని హైదరాబాద్ కు బయలుదేరనున్నారు.

**మాది అక్కాతమ్ముళ్ల బంధం: పార్వతమ్మ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రెండవ తరగతి నుండి 12వ తరగతి వరకు తన ఇంట్లోనే ఉండి విద్యాభ్యాసం చేయడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందని ఇంటి యజమాని పార్వతమ్మ తెలిపారు.తన ఇంట్లో అద్దెకు ఉన్న ఏనాడు ఇతర కుటుంబ సభ్యునిగా తాను చూడలేదని,తన సొంత తమ్ముడిగా చూసుకున్నానని ఆమె అన్నారు. మా ఇంట్లో ఉండి చదివిన వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యాక కూడా మా కుటుంబాన్ని గుర్తించుకొని వనపర్తికి వచ్చిన సందర్భంగా మా ఇంటికి రావడం ఎంతో ఆనందకరంగా ఉందని కళ్ళలో నీళ్లు నింపుకొని పార్వతమ్మ అన్నారు.ఎంత ఎత్తుకు ఎదిగిన మా తమ్ముడు పాత జ్ఞాపకాలను మరువలేదని ఆమె అన్నారు.చిన్నప్పటి నుండి కూడా పట్టుదల గల వ్యక్తి అని,తాను అనుకున్న పని ఎంత కష్టమైనదైనా ఇష్టంగా చేసేవాడని ఆమె అన్నారు.ముఖ్యమంత్రి మా ఇంటికి వచ్చిన రోజు శుభ దినమని,పండుగ రోజు అని ఆమె అన్నారు.నా జన్మకు ఇది చాలు అని అన్నారు.

**ముఖ్యమంత్రితో భోజనం చేయడం అదృష్టం :స్నేహితులు**

ముఖ్యమంత్రి అయ్యాక ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తికి వచ్చిన సందర్భంగా తమతో కలిసి భోజనం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని బాల్యమిత్రులు అన్నారు.వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనల్లో భాగంగా ఆదివారం వనపర్తికి రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మిత్రుల బృందాన్ని కలిసి వారితో ముచ్చటించి అనంతరం విందు ఆరగించనున్నారు. విషయం తెలిసిన నాటినుండి మిత్రులందరు.ఆనందంలో మునిగి తేలుతున్నారు.

# నారాయణ పేటను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలి యన్. బుచ్చయ్య తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చ్01:**



నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేసి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని యన్. బుచ్చయ్య తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ. జిల్లాలోని అన్ని పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోనీ మాగనూర్ ప్రాంతంలో గంజాయి సాగు జరుగుతుందనే సమాచారం ఉందని, దీనిపై వ్యవసాయ శాఖ అధికారులు రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కేవలం పోలీసు శాఖ అధికారులే కాకుండా సంబంధిత శాఖల అధికారులు తమ తమ పరిధిలో డ్రగ్స్ నివేదంపై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,ఆయా కార్యక్రమాల వివరాలను తెలియ పర్చాలన్నారు.అన్ని శాఖల అధికారులు మాదకద్రవ్యాల నిషేధంపై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాలని అయన ఆదేశించారు.జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిషేధించాలన్నారు.మాదకద్రవ్యాల నిషేదిత జిల్లాగా నారాయణపేట ను మార్చాలని, అందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.అనంతరం వాల్ పోస్టర్ లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో డియస్పి లింగయ్య, ఆర్డీఓ రాంచందర్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డియిఓ గోవిందా రాజన్,ఆర్టీఓ మేఘ గాంధీ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మార్చ్1 మాదిగ అమర వీరుల దినోత్సవం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చ్01:**

మార్చ్1 మాదిగ అమర వీరుల దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజక వర్గం గుండుమాల్ మండల హెడ్ క్వార్టర్‌లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఈరోజు ఎం.ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణా ఎమ్మార్పీ ఎస్ మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ అమర వీరుల త్యాగాలను గురించి మాట్లాడిన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ గుండుమాల్ మండలం అధ్యక్షులు సోలాపురం రమేష్ బాబు, గుండుమాల్ మండలం ఏ.కె బిల్డర్ యువ నాయకులు అంజి యాదవ్, నారాయణ పేట జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గౌరగళ్ళ కృష్ణ మౌర్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పిరంగి వెంకట్, యర్ర కృష్ణ అన్న మాదిగ,పిరంగి శివన్నా, డబ్బు వెంకటేష్ మాదిగ, కోడిగుడ్ల కృష్ణ. వేపూర్ రామకృష్ణ,తోట్ల కృష్ణ,పిరెంగి బాలన్నా, జిల్లా ఎమ్మార్పీఎస్ కళాకారులు బందెరి కృష్ణ మాదిగ, బ్యాగారి కృష్ణ,వడ్ల శ్రీను, బొర్రా భారత్ మాదిగ,బర్రె దస్తన్న,సిద్దు మాలేకాడి, బర్రె కృష్ణ మాదిగ,నల్లగాళ్ళ రాధా కృష్ణ, జోగామోళ్ళ సాయిలు,పిరెంగి ఎల్లయ్య, వేపూర్ కృష్ణ,కొమ్మూర్ రాజు,కోళ్ళ అంజిలయ్య, దండే కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులు సీజ్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చ్01:**

నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని ఖాజీపూర్ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తీసి నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులో నిల్వ ఉంచిన ఇసుక డంపులను రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకోవడం జరిగినది.ఇట్టి స్వాధీనం చేసుకున్న 4 ట్రాక్టర్ల ఇసుకను పోలీస్ స్టేషన్కు తరలించారు. ఎవరైనాను అక్రమంగా ఇసుకను తరలించడం, డంపులుగా ఏర్పాటు చేయడం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటానని ఎస్సై తెలిపారు.

## విద్యార్థుల సామర్థ్యాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**-జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**



నాగర్కర్నూల్, మార్చి 01 ప్రజా జ్యోతి

విద్యార్థులలో కనీస సామర్థ్యాల సాధనకై కృషి కొనసాగించాలని, విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు సృజనాత్మకత బోధన చేయాలని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 2024 అక్టోబర్లో డిఎస్సీ ద్వారా నియామకమైన 129 నూతన ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులలో కనీస సామర్థ్యాల సాధనకు కృషి కొనసాగించాలని విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించి ఎన్రోల్మెంట్ పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, ప్రధానోపాధ్యాయుడు సిద్దిఖ్ అహ్మద్, లక్ష్మీ నరసింహా రావు, మణికంఠ శ్రీనివాస్ రెడ్డి, సాయి రెడ్డి, పాండు, నారాయణ రావు, నెహ్రూ ప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారుడు ఎంపిక

కల్వకుర్తి మార్చ్ 1( ప్రజా జ్యోతి)



కల్వకుర్తి మండల పరిధిలో ని పంజుగుల గ్రామాని కి చెందిన నరేందర్ షూటింగ్ బాల్ క్రీడలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు షూటింగ్ బాల్ నాగర్ కర్నూల్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి రాఘవేందర్ వెల్లడించారు. ఈ సందర్భంగా రాఘ వేందర్ మాట్లాడుతూ ఈనెల 1 2 3 తేదీలలో నల్గొండలో జరిగేటటువంటి సౌత్ జోన్ షూటింగ్ బాల్ టోర్నీలో పాల్గొనబోతున్నట్లు పేర్కొన్నారు.

## హజ్రత్ ఖాజా సయ్యద్ సుల్తాన్ అలీ షా ఉర్సు

**-ఈ నెల 3వ తేదీన గందోత్సవం**



నాగర్ కర్నూల్, మార్చ్ 01 ప్రజాజ్యోతి

ఈ నెల 3వ తేదీన హైదరాబాద్ లోని భోయిగూడ కమాన్ ఆఘాపురలోని హజరత్ సయ్యద్ సుల్తాన్ అలీషా బుఖారి చిష్తి 103వ ఉర్సు ఉత్సవాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడవ తేదీ రాత్రి గందోత్సవం, 4వ తేది దీపారాధన, 5వ తేది ఖురాన్ ఖాని, కార్యక్రమాలు ఉంటాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రాంత భక్త బృందం సభ్యులు తెలిపారు.

## ప్రభుత్వ వైఫల్యమే ఘటనకు కారణం శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**- టన్నెల్ వద్ద పరిశీలించిన బిజెపి శ్రేణులు**

నాగర్ కర్నూల్ మార్చ్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

ఎస్ ఎల్ బి సి టన్నెల్లో ఉన్నత అధికారుల ప్రభుత్వా నిర్లక్ష్యం వల్లే సర్వంగంలో సంఘటన చోటు చేసుకుందని శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్బీసీ సొరంగం వద్ద బిజెపి శ్రేణులు శాసనసభ్యులు సందర్శించి టన్నెల్ వద్ద సంఘటనకు సంబంధించి ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారి ప్రసన్న వివిధ ఏజెన్సీల అధికారులతోకలసి పరిశీలించారు. అనంతరం పలు విషయాలను ఎన్ఆర్ఎఫ్ అధికారి శాసన సభ్యులకు టీబీఎం మిషన్ పూర్తిగా ధ్వంసం అయిందని సంఘటన ప్రాంతంలో చిక్కటి బురదలో మూడు మీటర్ల లోతులో మృతదేహాలు ఉన్నట్టు తద్వారా సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నామని వివరించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభాపక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఈ సొరంగంలో దుర్ఘటన చోటు చేస్తుందని ఆయన ఆరోపించారు. అదేవిధంగా సాయక చర్యలను వేగవంతం చేసి మృతదేహాలను వెలికి తీయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. పూర్తిగా ఈ ఘటన మంత్రుల బాధ్యత రహితం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే సొరంగం లోపల మృతి చెందారని వ్యాఖ్యానించారు. అదేవిధంగా సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి



హరీష్ బాబు మాట్లాడుతూ టన్నెల్లో కూరుకుపోయిన టీబీఎం మిషన్ శకలాలు చిక్కటి బురద మృతులకు తీయడానికి పెద్ద సవాలుగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో సొరంగంలో ఇలాంటి సంఘటనలు పున్నారావతం కాకుండా చర్యలు చేపట్టి పనులు ప్రారంభించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు పాయల్ శంకర్, ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, పైడి రాజేష్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి నాయకులు మంగ్యా నాయక్, ప్రముఖ కవి, వాగ్గేయ కారుడు, రాష్ట్రనాయకుడు మండి కారి బాలజీ,గంగి శెట్టి నాగరాజు, శ్రీను నాయక్, రంగినేని రవీందర్, బలమురి జానకి, ఉమ్మడి నల్గొండ మహబూబ్నగర్ జిల్లాల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మాదిగ అమరవీరులకు మరణం లేదు:గువ్వలదిన్నె జంబయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ కేటి దొడ్డి మండల ఇంచార్జి

**- జగతి ఉన్నంత కాలం సజీవంగా జీవించే ఉంటారు**

గద్వాల మార్చి01(ప్రజా జ్యోతి ప్రతినిధి):

ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరులకు పువ్వుల దండలతో ఘనమైన నివాళి అర్పించారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ,మాదిగ అమరులకు కే టి దొడ్డి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు నివాళి అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నెజంబయ్య మాదిగ పాల్గొని మాట్లాడుతూ,మాదిగ జాతి భవిష్యత్తుపై ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరుల త్యాగాలు మరువలేనివని మాదిగ వీరుల మరణం లేదు.జగతి ఉన్నంత కాలం సజీవంగా జీవించి ఉంటారని అమరుల ఆశయ సాధన కోసం మంద కృష్ణ మాదిగ సారధ్యంలో జరిగే ప్రతి పోరుకు మాదిగలు సమసిద్ధమై ఉండాలని లక్ష



డప్పుల వేల గొంతుల మాదిగల మహా ప్రదర్శనకు మాదిగలు సిద్ధమై ఉండాలని మాదిగల విజయం అమరులకు అంకితం అని మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో నక్కలి నర్సింలు, కొండాపురంరాజు, నందిన్నె అధ్యక్షులు నర్సింహా, పుగ్గాల ఈరన్న, గోకరప్ప, కొండన్న,కర్రెప్ప,తదితరులు పాల్గొన్నారు

## పట్టణంలోని ఫుట్ పాత్ షెడ్డులను స్థానికులకే కేటాయించాలి

**- పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్**

కల్వకుర్తి మార్చ్ 1( ప్రజా జ్యోతి):



కల్వకుర్తి మున్సిపాలిటీలోని జూనియర్ కళాశాల ఎదురుగా చిరు వ్యాపారస్తుల కొరకు నిర్మించిన ఫుట్ పాత్ షెడ్డులను స్థానిక బిజెపి నాయకులు ఈరోజు సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫుట్ పాత్ షెడ్డులను నిర్మించి మూడేళ్లు కావస్తుంది గత ప్రభుత్వ హయాంలో నిర్మించినప్పటికీ అప్పటి పాలకుల నిర్లక్ష్యం వలన వీధి వ్యాపారులకు కేటాయించలేకపోయారు, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపుగా సంవత్సరంన్నర కావస్తున్నా వీధి వ్యాపారులకు షెడ్డులను అందించలేక పోయారు, ఒకవైపు అసంపూర్తిగా వదిలేశారు ఇంకా కొన్నిపనులు అలాగే ఉన్నాయి గత పాలకవర్గం దిగిపోయిన వెంటనే ఇప్పుడు హడావుడిగా షెడ్డుల పంపకానికి మున్సిపాలిటీ అధికారులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు నోటీసులో ఎలాంటి నియమ నిబంధనలు తెలుపకుండా వ్యాపారులను అయోమయానికి గురిచేస్తున్నారు చాలామంది వీధి వ్యాపారులకు నోటీసు వచ్చిన సంగతి కూడా తెలియదు కాబట్టి గడువు తేదీని మరికొన్ని రోజులు పొడిగించాల్సిందిగా కోరుతున్నాం. అలాగే దాదాపు 40 ఏళ్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు వ్యాపారాలు నడిపిన స్థానికులకే షెడ్డులను ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం స్థానిక వీధివ్యాపారులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పారదర్శకంగా కేటాయింపు పద్ధతిని పాటించాలి లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండెల రామచంద్రారెడ్డి, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేంద్ర గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మేంబర్ బృంగివివేకానంద, మాజీ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ మాయని రాజశేఖర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ లక్ష్మీనరసింహ, నాయకులు సాయికుమార్, వాకిటి శ్రీకాంత్, అరవింద్ రెడ్డి, తౌడోజు అఖిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభ స్కూల్ లో ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు

**- విద్యార్థుల సైన్స్ ప్రయోగాలు, ప్రదర్శనలు.**

**నర్వ మార్చి 01 ప్రజా జ్యోతి**

నర్వ మండల కేంద్రం లోని ప్రతిభా స్కూలులో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. డాక్టర్ సీవీ రామన్ చిత్రపటానికి పాఠశాల కరస్పండెంట్ హన్మంత్ రెడ్డి పూల మాలలు వేశారు. విద్యార్థులు విద్యా విషయాలపై శాస్త్రీయ నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. వైజ్ఞానిక ప్రదర్శనతో పాటు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పర్యావరణహిత ప్రయోగాలు, సౌరశక్తి విద్యుత్ ఉపకరణాలు తదితర వాటిని ఎగ్జిబిషన్‌లో పెట్టారు. అంతకంటే ముందు ప్రతిభ పాఠశాలలో ప్రారంభించిన ఐఐటి తరగతుల గురించి ఆ కోర్సు యొక్క ప్రత్యేక ఉపాధ్యాయులు విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివిధ అంశాలను వివరించారు. చిన్న తరగతుల నుండే ఐఐటి ని ప్రారంభించి విద్యార్థులకు బోధించడంతో పదవ తరగతి, ఆపై ఇంటర్మీడియట్ చదువులలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మారుమూల ప్రాంతమైన నర్వలో అతి తక్కువ ఫీజులతో ఐఐటి కి అవసరమైన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడము జరుగుతుందన్నారు. కాబట్టి ఈ యొక్క సదావకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకారాన్ని అందించాలని కోరారు. మా పాఠశాల నుండి ఐఏఎస్, ఐపీఎస్ తో పాటు ఎంతోమంది ని డాక్టర్ లను, ఇంజినీర్ లను చేయాలానే కోరిక దృఢంగా ఉందని



కరస్పండెంట్ హన్మంత్ రెడ్డి అన్నారు. దీనికి విద్యార్థుల తల్లి తండ్రులు తమ సహకారం అందిస్తే కచ్చితంగా ఐఏఎస్,ఐపీఎస్ లను చేసి చూపిస్తా అన్నారు. ఐఐటీలో ప్రతిభా సాధించిన విద్యార్థులందరికీ మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ అందించారు. సైన్స్ కు సంబంధించిన ప్రయోగాలను విద్యార్థులు ప్రదర్శించి తల్లిదండ్రులకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వీక్షించిన తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమం అనంతరం తల్లిదండ్రులకు ఆటలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కనిపించిన నెలవంక రంజాన్ మాసం ఉపవాసాలు ప్రారంభం.

**నర్వ మార్చి 01 ప్రజా జ్యోతి**

ముస్లిం సోదరులకు పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభమైంది. ఆదివారం తెల్లవారుజాము నుంచి ఉపవాస దీక్షలు చేపట్టనున్నారు. శనివారం సాయంత్రం దేశవ్యాప్తంగా నెలవంక కనిపించడంతో రంజాన్ మాసం ప్రారంభమైనట్లు మత పెద్దలు ప్రకటించారు. ప్రత్యేక ప్రార్థనల కోసం ఇప్పటికే మసీదులు ముస్తాబయ్యాయి. రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు చేస్తారు. ఇది ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ ఇస్తుందని పేర్కొన్నారు. ఉపవాసాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని అందరు కలిసి సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లింలు ఉపవాసాన్ని ఆచరించడం ఆచారంగా వస్తోంది. నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షను ముస్లింలు ఆచరించడం విశేషం. అంతేకాకుండా 5 పూటల నమాజును ఆచరించడంతో పాటు, తరావీహ్ ప్రత్యేక ప్రార్థనలను నిర్వహిస్తారు. రంజాన్ మాసంలో ఉపవాసం ఆచరించి అల్లాహ్ ను పూజించడం ద్వారా ముస్లింలు తమ భక్తితత్వాన్ని చాటుకుంటారు. ఉపవాసాల సందర్భంగా తెల్లవారుజామున సహరి ద్వారా భోజనాన్ని స్వీకరిస్తారు. ఆ తర్వాత ఎటువంటి ఆహారాన్ని, నీటిని స్వీకరించకుండా ఉపవాస దీక్షను ముస్లింలు సాయంత్రం వరకు కొనసాగిస్తారు. మగ్ రిబ్ నమాజ్ కు ముందు ఇఫ్తార్ ద్వారా ఉపవాస దీక్షను విరమిస్తారు. ఇలా నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్ష ఆచరించిన అనంతరం రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు జరుపుకుంటారు. ఈ రంజాన్ మాసంలో పవిత్ర గ్రంథం



ఖురాన్ ను పఠిస్తూ, ఎక్కువ సమయం అల్లాహ్ సేవకు కేటాయిస్తారు. అయితే ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులను అందించడం మన దేశంలో మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఈ మాసంలో ముస్లింలు దానధర్మాలు చేస్తారు. ఉపవాసాలు ఆచరించడం వెనుక పేదల ఆకలికేకలను అర్థం చేసుకొని, సాయం అందించాలన్న దృక్పథం కలిగించడమేనని ముస్లిం మత పెద్దలు తెలుపుతారు. రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ఈ నెల మొత్తం ముస్లింల ప్రార్థనా మందిరాలైన మసీదులు కిటకిటలాడుతాయి. ఇప్పటికే మసీదులను ప్రత్యేక ఆకర్షణగా అలంకరించారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఇప్పటికే ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు ఒక గంట సమయం ముందుగా కార్యాలయాల నుండి వెళ్లే అవకాశాన్ని కల్పించాయి.

# వరంగల్ చిరకాల స్వప్నం ఎయిర్ పోర్ట్ కళ సహకారం

**- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపిన బత్తుల శంకర్ బాబు**

**హుస్నాబాద్, మార్చి 01 (ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్రంలోని 2వ ఎయిర్ పోర్ట్ కు అనుమతులు ఇచ్చిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ 1930 నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ ప్రారంభించిన మమూనూర్ ఎయిర్ ఫోర్ట్ 1981 వరకు అందుబాటులో ఉందని కాఘజ్ నగర్ లోని పేపర్ మిల్లు కోసం అలాగే అజాంజాహి మిల్స్ ప్రయోజనం కోసం అప్పుడు ఉపయోగించారని కాలక్రమేణా ఎయిర్ ఫోర్ట్ వాడకపోవడంతో నిరుపయోగంగా ఉందని తెలిపారు. కానీ మోదీ ప్రభుత్వం 2014 లో కోలువుదీరిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో ప్రజావసరాలను గ్రహించి రాష్ట్ర అభివృద్ధి కోసం ఇంకొక్క ఎయిర్ ఫోర్ట్ ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పించారని దాని ప్రకారం వరంగల్ ప్రజల చిరకాల కోరికైనా మమూనూర్ ఎయిర్ ఫోర్ట్ ను సహకారం చేయడం సంతోషకరమైన విషయమని తెలిపారు. గతంలో ఇతరదేశాలకు, దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లాలన్న హైదరాబాద్ కు పోవడం ఖచ్చితంగా ఉండేది. కానీ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ ప్రజల అవసరాలకు అనుగుణంగా, సులువైన మార్గంలో సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో మమూనూర్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని హర్షిస్తూ, ఆనందం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లాకు హుస్నాబాద్ కేవలం 50 కిలోమీటర్ల దూరంలోనే ఉండడం శుభ సూచకమని చుట్టుపక్కల ప్రాంతాలు అభివృద్ధి చెంది అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**నంగునూరు ప్రజాజ్యోతి :**

నర్మెట్ట గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన చేర్యాల ఆగయ్య అనారోగ్యంతో మృతి చెందారు మృతుని కుటుంబానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశాల మేరకు 5000వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు మాజీ ఎంపిటిసి శనిగరం బాబు.

## చేర్యాలలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్టు



**చేర్యాల ప్రజాజ్యోతి :**

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు చేర్యాల సీఐ ఎల్. శ్రీను,ఎస్ నీరేష్ లు తెలిపారు. వివరాల్లోకి వెళితే సీఐ,ఎస్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు చేర్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ వెనక భాగంలో ముగ్గురు వ్యక్తులు కలిసి గంజాయిని విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో కలిసి వెళ్లగా అక్కడ అనుమానితంగా ఉన్న ముగ్గురు వ్యక్తుల వద్ద ఉన్న 198 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి ఒక ద్విచక్ర వాహనం, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా గంజాయిని విక్రయించినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ప్రొబిషనరీ ఎస్ఐ. మానస రెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని

**రాయపోల్ మార్చి 1 ప్రజా జ్యోతి**



దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సిద్ది పేట విద్యుత్ కార్యాలయం లో మరియు ఉమ్మడి మెదక్ జిల్లా విద్యుత్ డైరెక్టర్ ను రాయపోల్ మండలం మంతూర్ గ్రామములో 20 డబుల్ బెడ్ రూములకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేసిన రాయపోల్ మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు పర్వేజ్ హైమద్ . మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాగిరెడ్డి మరియు నారాయణరెడ్డి, శాదుల్, పడిగే బాల్ నర్సయ్య, దండు స్వామి తదితరులు ఇవ్వడం జరిగింది. దీనికి గౌరవ ఏసిఈ విద్యుత్ ఏఈ కిఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించగలరని కోరడం పట్ల వారు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపారు.

# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి



చేర్యాల ప్రజాజ్యోతి :

వర్గీకరణ కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ఎమ్మార్పీఎస్ సినియర్ నాయకులు సుందరగిరి భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నల్ల రాజేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఎస్సి ఏబిసిడి వర్గీకరణ సాధన ఉద్యమంలో అమరులైన మాదిగ అమరవీరుల చిత్రపటాల కు పూలమాలలు వేసి మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ. మాదిగ ఉపకులాల అభ్యున్నతి కోసం రాజకీయ, ఆర్థిక, సామాజిక విద్యా ఉద్యోగ రంగాలలో తమ వాట కోసం కొనసాగుతున్న ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ ఉద్యమంలో మాదిగ మహావీరులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా మాదిగ, మాదిగ ఉపకులాల అభ్యున్నతి కోసం ఆత్మహత్య చేసుకున్నా వారి అమరత్వం ఆ జన్మతారకంగా వారిని దైవంగా భావించాలని గుర్తు చేశారు. వారు చిందించిన నెత్తిడి చుక్కల సాక్షిగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధించామని పేర్కొన్నారు .సంపూర్ణంగా సాధించుకునే దిశగా జాతి కోసం సమాజ హితం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారధ్యంలో వారి అమరత్వమును మరవకుండా వారి ఆశయాల దారిలో శ్రమిస్తామని,సంపూర్ణంగా మాదిగ, మాదిగ ఉపకులాలకు రావలసిన జనాభా దామాషా ప్రకారంగా ఎస్సీ ఏబిసిడి సాధించుకుంటామని అలాగే భవిష్యత్తు తరాలకు వారి త్యాగాలను చరిత్రలుగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి నాగులపల్లి సంపత్, కనకస్వామి ,కిష్టయ్య ,చందర్, ఎల్లయ్య,శ్రీనివాస్ ,కనకరాజు,సంపత్,సుధాకర్ ,రాజు ,వీరయ్య ,పోచయ్య, మల్లయ్య మాదిగ ,రాజేందర్, స్వామి ,మల్లేశం, విజయ్ కుమార్ , కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎల్ఎంను ఉపయోగిస్తూ బోధన చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి



చేర్యాల ప్రజాజ్యోతి :

చేర్యాల మండల కేంద్రంలోని పెద్దమ్మ గడ్డ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం బోధనాభ్యాసన ( టీఎల్ఎం) టీచర్ లర్నింగ్ మెటీరియల్ మేళా ను నిర్వహించగా ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఈ. శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ. చిన్నారులు విద్యాబోధన ఎలా చేయాలనే విషయాల పట్ల ప్రాథమిక స్థాయిలో అవగాహన ఇచ్చారు. విద్యార్థులు కనీస సామర్ధ్యాలు సాధించుటకు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, దాంట్లో భాగంగా టిఎల్ఎం అనేటువంటివి ప్రతి ఉపాధ్యాయులు ఉపయోగిస్తూ, విద్యార్థులకు బోధన చేసినట్లయితే విద్యార్థులకు పాఠ్య బోధన 100% అర్థం చేసుకొని ఫలితాలను పొందే అవకాశం ఉంటుందని సూచించారు.పలువురు మధ్యన విద్యార్థులు జంకు భయం లేకుండా ప్రదర్శన చేయడం సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది.

# సీసీఐ పత్తి కొనుగోలు అక్రమాలలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాత్రపై విచారణ జరిపించాలి

- సీసీఐ కొనుగోళ్ల అక్రమాలతో లక్షలు జేబులు నింపుకున్న దాళారులు
- పత్తి దళారులకు అండగా కొంత మంది నాయకుల హస్తం
- కాంగ్రెస్ కు పత్తి దాళారులను అడ్డుకునే దమ్ము లేదు
- విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయి
- బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి

హుస్నాబాద్, మార్చి 01 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ ప్రాంతంలో సీసీఐ పత్తి కొనుగోలులో జరిగిన అక్రమాలలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాత్ర పై ప్రభుత్వం పూర్తి స్తాయిలో విచారణ జరిపిస్తే నిజానిజాలు బయటకు వస్తాయని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరం కాలంలో సిసిఐ కొనుగోలు కేంద్రం 1.73 క్వింటల్ లు కొనుగోలు చేసినట్టు సమాచారం అందులో ఎక్కువ శాతం పత్తిని దాళారులు రైతుల దగ్గర తక్కువ ధరకు కొనుగోలు చేసి దళారులు రైతులు పత్తి పంటను వేయకున్నా రైతుల నుండి దగ్గర



పాసు బుక్ లు తీసుకొని మార్కెట్ యార్డ్ లో ఆన్ లైన్ చేయించుకొని సిసిఐ కొనుగోలు కేంద్రానికి దాళారులు అమ్ముకొని జేబులు నింపుకున్నారని ఆరోపిస్తు దళరులకు ఎవరు సహకారించినారు పూర్తి స్తాయిలో విచారణ జరిపిస్తే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. హుస్నాబాద్ ప్రాంతంలో వ్యవసాయ శాఖ అధికారులు లెక్కల ప్రకారం పత్తి పత్తి పంటను దాదాపు 10 వేల ఏకారాలు సాగుచేసినట్టు తెలుపుతున్నారని 1.73 క్వింటళ్ల పత్తి ఎక్కడి నుండి వచ్చిందో తెలియాలిసి ఉందన్నారు. అదేవిధంగా హుస్నాబాద్ వ్యవసాయ శాఖ అధికారులు నుండి పర్మిట్ షిట్లు ఎవరు తీసుకొని వచ్చినారో విచారణ జరిపించాలని అదేవిధంగా పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రానికి అమ్ముకున్న రైతుల్లో నిజంగా పత్తి పంటను వేసి ఎంత మంది రైతులు అమ్ముకొన్నారో పత్తి దాళారులు ఏంత అమ్ముకున్నారో పూర్తి స్థాయి లో విచారణ జరిపితే నిజాలు బయటకు వస్తాయని ప్రభుత్వన్ని కోరుతున్నామన్నారు. సిసిఐ లో జరిగిన అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల పాత్ర కీలకం

- లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు దీపాంజలి

చేర్యాల ప్రజాజ్యోతి :

విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల పాత్ర కీలకమని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు చెరుకు దీపాంజలి అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేర్యాల పెద్దమ్మ గడ్డ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శనివారం క్లబ్ అధ్యక్షురాలు చెరుకు దీపాంజలి కెరీర్ గైడెన్స్ కు సంబంధించిన అల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దీపాంజలి మాట్లాడుతూ.. పదో తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో ఎంతో కీలకం అన్నారు. పాఠాలను కేవలం చదవడం కాకుండా దాని సారాంశాన్ని అర్థం చేసుకుంటే పరీక్షలు రాయడం సులువుగా ఉంటుందని తెలిపారు. జీవితంలో పరీక్ష ఫలితాలు వాటి ర్యాంక్‌లు ముఖ్యం కాదన్నారు. విద్యార్థులు తము తీసుకునే నిర్ణయాలే జీవితాన్ని నిర్ణయిస్తాయన్నారు. కలంతో మీ కలలను సహకారం చేసుకొని పరీక్షల్లో పది పాయింట్లు సాధించాలని సూచించారు.. పరీక్ష




సమయంలో ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని, దీనికి పిల్లల తల్లిదండ్రులు సహకారం ఎంతో ముఖ్యమని, నైపుణ్యం పెంచుకొని, ఉపాధ్యాయుల సహకారం తీసుకొని మంచి ప్రణాళికతో ముందుకు సాగుతూ ప్రతిభ కనబరిస్తే విజయం మీ సొంతమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో,మండల విద్యాశాఖ అధికారి రచ్చ కిష్టయ్య, మంచాల కొండయ్య, బుర్గోని తిరుపతి గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మల్టీ లెవెల్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలి: రవి కుమార్ యాదవ్

- జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు

శేరిలింగంపల్లి, మార్చ్ 01 (ప్రజాజ్యోతి):



లింగంపల్లి డివిజన్ పరిధిలోని పలు సమస్యలపై వినతిపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కంటేస్టెడ్ ఎమ్మెల్యే ,అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. శనివారం లింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపీనగర్ లోని పలు రోడ్లు,మసీద్ బండ గ్రామం లోని జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణం చేసి మల్టి లెవెల్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు కొరకు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కంటేస్టెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ ప్రాంతంలో రోడ్లు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అని గతంలో కూడా మీకు వినతి పత్రం అందజేశామని మీరు తక్షణమే స్పందించి రోడ్లు మంజూరు చేయవలసిందిగా కోరామన్నారు,అలాగే మసీద్ బండ గ్రామంలోని జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్ పూర్తిగా పాడై శిథిలావస్థకు చేరుకుంది,ఆ ప్రాంతంలో ఒక మల్టి లెవెల్ ఫంక్షన్ ఏర్పాటు చేసినచో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది కావున ఫంక్షన్ హాల్ కు సరిపడా నిధులు కేటాయించి వీలైనంత త్వరలో పనులు చేపట్టాలని వినతి పత్రం అందజేశామన్నారు , జోనల్ కమిషనర్ గారు స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు, సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, రాజశేఖర్, శివ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.